

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు

ఆదివారం

03 ఆగస్టు 2025 పేజీలు : 08






కూటమి ప్రభుత్వంలో

# ప్రజలకు రెట్టింపు లబ్ధి

**సర్వేపల్లిలో అన్నదాత సుఖీభవ - పీఎం కిసాన్ తొలివిడత ప్రారంభం**

**28 వేల మంది రైతులకు రూ.56 కోట్ల లబ్ధి : సోమిరెడ్డి**

**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :**

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రైతులకు రెట్టింపు లబ్ధి చేకూరుతోందని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. వెంకటాచలం సమీపంలోని ఎర్రగుంటలో కమ్యూనిటీ హాలులో నిర్వహించిన అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ పథక తొలి విడత కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సర్వేపల్లి నియోజకవర్గంలో 28 వేల మంది రైతు కుటుంబాలకు మూడు విడతల్లో రూ.56 కోట్ల లబ్ధి చేకూరనుందని, తొలి విడతగా రూ.18.76 కోట్లు రైతుల ఖాతాల్లో జమయ్యాయన్నారు. జిల్లావ్యాప్తంగా 1.95 లక్షల మంది రైతులకు రూ.131 కోట్లు, రాష్ట్ర వ్యాప్తంగా మూడు విడతల్లో 46.50 లక్షల మంది రైతులకు రూ.8500 కోట్లకు పైగా లబ్ధి చేకూరనుందని తెలిపారు. ప్రస్తుతం రూ.2325 కోట్లు జమయ్యాయని వివరించారు.గత వైసీపీ పాలనలో రైతులకు సరైన ప్రాధాన్యం లేకపోయిందని విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం రూ.6 వేలు ఇస్తే, వైసీపీ ప్రభుత్వం కేవలం రూ.13,500 మాత్రమే ఇచ్చిందని, కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు రూ.20 వేలు అందిస్తోందని చెప్పారు. సర్వేపల్లిలో 297 మంది రైతులకు రూ.2.42 కోట్ల విలువైన వ్యవసాయ పరికరాలు అందజేశామన్నారు. రూ.1.35 కోట్ల సబ్సిడీ మంజూరైంది. గతంలో ఇచ్చిన రైతురథం పథకం కింద చిన్న, పెద్ద ట్రాక్టర్లకు భారీగా సబ్సిడీ అందించామన్నారు. అదే పథకాన్ని వైసీపీ ప్రభుత్వం రద్దు -మిగతా 2లో


నేటి దినపత్రిక సూర్య 19 వార్షికోత్సవ శుభాకాంక్షలు

KIMS HOSPITALS™

25 ఏళ్ళుగా నెల్లూరు జిల్లా మరియు పరిసర ప్రాంత ప్రజలకు ఆధునిక వైద్య సేవలు అందిస్తున్న ఏకైక మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్



కిమ్స్ హాస్పిటల్స్, నెల్లూరు

సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు

- కార్డియాలజీ
- కార్డియో థొరాసిక్ & వ్యాస్కులర్ సర్జరీ
- ఎండోక్రైనాలజీ & డయాబెటీస్
- మెడికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ
- సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ
- నెఫ్రాలజీ & డయాలసిస్
- న్యూరాలజీ & స్ట్రోక్ యూనిట్
- న్యూరోసర్జరీ & స్పైన్ సర్జరీ
- ప్లాస్టిక్ సర్జరీ & కాస్మోటాలజీ
- ఆంకాలజీ (మెడికల్ & సర్జికల్)
- యురాలజీ & కిడ్నీ ట్రాన్స్‌ప్లాంటేషన్
- పల్మోనాలజీ
- ఆర్థోపెడిక్స్ & జాయింట్ రిప్లేస్‌మెంట్ సర్జరీ రోబోటిక్ సాయంతో మోకాళ్ళ కీళ్ళ మార్పిడి శస్త్రచికిత్సలు
- అబ్ స్టెట్రిక్స్ & గైనకాలజీ ఐవిఎఫ్ & కాస్మొటిక్ గైనకాలజీ
- పీడియాట్రిక్స్, పీడియాట్రిక్ సర్జరీ & నియోనాటాలజీ
- ఇఎన్‌టి
- జనరల్ మెడిసిన్
- జనరల్ సర్జరీ & లాపరోస్కోపిక్ సర్జరీ
- డెంటల్
- డెర్మటాలజీ
- క్రిటికల్ & ఇంటెన్సివ్ కేర్
- యాక్సిడెంట్ & ఎమర్జెన్సీ కేర్
- అనస్థీషియాలజీ & పెయిన్ క్లినిక్
- రేడియాలజీ & రుమటాలజీ
- సైకియాట్రీ & క్లినికల్ సైకాలజీ
- ఫిజియోథెరపీ & రీహాబిలిటేషన్
- వెల్‌నెస్ క్లినిక్ & హెల్త్‌చెకప్

25 YEARS. HOSPITALS.

REAL WEALTH IS GOOD HEALTH.

మరిన్ని వివరాలకు : 96667 77335

అన్ని కంపెనీల ఇన్సూరెన్స్ పాలసీదారులకు క్యాష్‌లెస్ వైద్య సదుపాయం కలదు.

క్రెడిట్ ఆర్గనైజేషన్స్ : షార్ & ఆరోగ్య భద్రత & ఎ.పి.ఎస్.పి.డి.సి.యల్ & ఇ.సి.హెచ్.ఎస్ & ఎ.పి. ట్రాన్స్‌కో & ఎ.పి జెన్‌కో & పవర్ గ్రిడ్ & బి.యస్.ఎన్.ఎల్ & ఇ.పి.ఎఫ్.ఓ

మెడికల్ రీయింబర్స్ మెంట్ : కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు మరియు వారి కుటుంబ సభ్యులలో అర్హత గలవారికి రీయింబర్స్‌మెంట్ సదుపాయం కలదు.

24x7 Emergency, Laboratory, Phamachy, MRI, C.T.SCAN, Digital X-RAY & Ambulance Services Available

Krishna Institute of Medical Sciences Limited

Dargamitta, Nellore - 524003, Andhra Pradesh, India. Ph: 2312777, 2315835, 36, 37, 38.


## కమిషనర్‌తో సమావేశమైన వేమిరెడ్డి

**పలు సమస్యలపై సుదీర్ఘ చర్చ**

**నెల్లూరు అర్బన్/క్రైమ్, మేజర్‌న్యూస్ :**

నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో కమిషనర్ నందన్‌ను శనివారం వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, పలువురు తెలుగు దేశం పార్టీ ముఖ్య నాయకులు కలిశారు. నెల్లూరు నగర పరిధిలోని డివిజన్లో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై ఆయనతో సుదీర్ఘంగా చర్చించారు. పలు ప్రాంతాల్లో -మిగతా 2లో



## సూపర్ సిక్స్‌లో చెప్పిన ప్రతి పథకాన్ని అమలు చేస్తున్నాం

- **కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి**
- **నియోజకవర్గంలో రూ.12,03,55,000 అన్నదాత సుఖీభవ- పీఎం కిసాన్ నిధులు విడుదల**
- **అధికారులతో కలిసి మెగా చెక్కును రైతులకు అందజేసిన ఎమ్మెల్యే కావ్య**

**కావలి, మేజర్‌న్యూస్ :**



ప్రతి రైతు కుటుంబానికి భరోసా కలిగించేలా పాలన కొనసాగుతుందని, ప్రతి రైతుకు అండగా ఉంటానని ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి అన్నారు. శనివారం కావలి పట్టణంలో కలయిక కల్యాణ మండపంలో అన్నదాత సుఖీభవ – పీఎం కిసాన్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. కావలి నియోజకవర్గానికి 12,03,55,000 రూపాయలు మంజురు కావడంతో మెగా చెక్కును అధికారులతో కలిసి ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అర్హులైన ప్రతి రైతు అకౌంట్‌లోకి డబ్బులు జమ చేయడం జరుగుతుందని తెలిపారు. కావలి చరిత్రలో ఎన్నడు లేనివిధంగా రైతులకు రెండో కారు పంటకు నీరు ఇవ్వడం జరిగిందన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రకృతి పులకించిపోయి సకాలంలో వర్షాలు కురుస్తున్నాయన్నారు. జిల్లాలో సోమశిల, -మిగతా 2లో

# ఆర్టీసీలో బ్రెస్ట్ ఫీడింగ్ రూమ్ పునః ప్రారంభం






**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** ఆగస్టు 1 నుండి 7 వ తేదీ వరకు జరుగుతున్న ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ హేమ సుజన్ ఆధ్వర్యంలో, ఆర్టీసీ ప్రాంగణంలో బ్రెస్ట్ ఫీడింగ్ రూమ్‌ను రీ-ఓపెన్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా హేనా సుజన్ మాట్లాడుతూ.. డబ్ల్యూహెచ్ఓ (డబ్ల్యూహెచ్ఓ), యూనిసెఫ్, ఇండియన్ పీడియాట్రిక్ అసోసియేషన్ వంటి ప్రఖ్యాత సంస్థల సహకారంతో ఈ వారోత్సవాలు నిర్వహించబడుతున్నాయని తెలిపారు. తల్లిపాలు పిల్లల ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయని, తల్లిపాలను కనీసం 6 నెలల పాటు తప్పనిసరిగా ఇవ్వాలని సూచించారు. ఈ చర్యల వలన తల్లి బిడ్డ అనుబంధం ఎక్కువగా ఉంటుంది అదే రీతిగా తల్లిపాలు నివ్వడం వలన తల్లికి బ్రెస్ట్ క్యాన్సర్ రాకుండా, తల్లి బిడ్డల యొక్క అనుబంధం పెరుగుతుంది. ఒకరి పట్ల ఒకరికి ప్రేమానురాగాలు బ్రెస్ట్ ఫీడింగ్ వల్ల వస్తుంది. ఈ చర్యలు శిశువుల ఎదుగుదలలో కీలకమైన పాత్ర పోషిస్తాయని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి ఇది పునాది కాబడుతుందని పేర్కొన్నారు. అందుకే బ్రెస్ట్ ఫీడింగ్ రూమ్స్ ఏర్పాటు చేయడం అత్యంత అవసరమని వివరించారు. కార్యక్రమంలో ఆర్టీసీ రీజనల్ మేనేజర్, ఐసిడిఎస్ సిడిపిఓ అరుణకుమారి, సఖి వన్ స్టాప్ సెంటర్ అడ్మిన్ షైక్. షహనాజ్, లీగల్ ప్రతినిధి ప్రశాంతి, సూపర్వైజర్లు పాల్గొన్నారు. అలాగే ఆర్టీసీ సిబ్బంది సైతం కార్యక్రమానికి విశేషంగా స్పందించారు.

## కమిషనర్‌తో సమావేశమైన వేమిరెడ్డి

*(మొదటి పేజీ తరువాయి)*

పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా లేదని, కాలువల్లో నీరు నిలిచిపోయి దోమల బెడద ఎక్కువగా ఉందని, దోమల నివారణకు చర్యలు చేపట్టాలని వేమిరెడ్డి కమిషనర్ ను కోరారు. రానున్న వర్షా కాలాన్ని దృష్టిలో ఉంచుకుని అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. సానుకూలంగా స్పందించిన కమిషనర్ ఆయా సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో విబిఆర్‌తోపాటు కార్పొరేటర్లు కర్తం ప్రతాపరెడ్డి, శ్రీధర్, లెక్కల వెంకా రెడ్డి, యూత్ లీడర్ ముస్తాక్, కృష్ణ యాదవ్, అజయ్ రెడ్డి, పలువురు టీడీపీ నాయకులు ఉన్నారు.

## కౌలు రైతు సంఘం నెల్లూరు రూరల్ మండల జనరల్‌బాడీ సమావేశం




**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండలంలోని పొట్టేపాలెం గ్రామంలో ఆంధ్రప్రదేశ్ కౌలు రైతు సంఘం నెల్లూరు రూరల్ మండల జనరల్ బాడి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న కౌలు రైతు సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ముత్యాల గురునాథం, తుళ్లూరు గోపాల్ మాట్లాడుతూ.. నెల్లూరు రూరల్ మండలంలోని గ్రామాలలో అనేక మంది కౌలు రైతు సాగుదారులు ఉన్నారని, వారందరికీ భూ యజమానితో సంబంధం లేకుండా సిసి ఆర్‌సి కార్డులను ఇప్పించేందుకు కృషి చేయాలని దానితో ప్రభుత్వం నుంచి వచ్చే సబ్సిడీలు బ్యాంకు లోన్లు పొందగలరని అన్నారు. నేడు రైతులకు యూరియా కొరత తీవ్రంగా ఉందని పరిష్కారం కోసం రైతులు కౌలు రైతులు ఐక్యమై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశం అనంతరం 9 మందితో నూతన మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్ష కార్యదర్శులుగా విరువూరు వెంకటరమణయ్య, పేరత్తూరు నాగరాజులను, కమిటీ సభ్యులుగా యడవల్లి రమణయ్య, శ్రీపతి దయాకర్, అట్లా అనిల్, జడ వెంకటేశ్వర్లు, పాదర్తి అంజయ్యలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కౌలు రైతు సంఘం సీనియర్ నాయకులు పొట్టేపాలెం చంద్రమౌళి, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ఆలూరు తిరుపాలు, రైతు సంఘం నెల్లూరు మండల కార్యదర్శి పూడిపర్తి జనార్ధన్, నాయకులు ఎడవల్లి రమణయ్య, ముత్యాల నాగయ్య, పేరత్తూరు నాగరాజు, పాదర్తి మస్తానయ్య, పర్చూరు ప్రభాకర్, గుడి రవీంద్ర, శ్రీపతి దయాకర్, ఈశ్వరయ్య ముత్యాల ఆదయ్య తదితరులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్‌లో చెప్పిన ప్రతి పథకాన్ని అమలు చేస్తున్నాం

*(మొదటి పేజీ తరువాయి)*

కండలేరు డ్యామ్‌లు రావడానికి కారణం టీడీపీ ప్రభుత్వమని, దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్టీఆర్ కృషి ఫలితమని అన్నారు. నేడు కావలి నియోజకవర్గంలో అన్ని చెరువుల్లో పుష్కలంగా నీరు ఉన్నాయన్నారు. రైతుల భవిష్యత్తు బాగుండాలనే ఆశయంతో 20 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని రైతుల ఖాతాల్లో జమ చేయనున్నట్లు తెలిపారు. రైతులకు సహాయం చేయడం మా ప్రభుత్వ ధ్యేయమని, రైతుల పట్ల శ్రద్ధ చూపుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు, పీఎం మోడీకి కృతజ్ఞతలు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే 6 వేల రూపాయల సాయాన్ని అందిస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం 14 వేల రూపాయలను మూడు విడతల్లో చెల్లించనుందన్నారు. మొదటి విడతగా 7 వేల రూపాయలు రాష్ట్రవ్యాప్తంగా 47 లక్షల రైతు కుటుంబాల ఖాతాల్లో జమ చేసినట్లు వెల్లడించారు. పంట సాగు కోసం నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, మందులు సబ్సిడీలో అందించనున్నట్లు పేర్కొన్నారు. నీటి వనరులు, వర్షపాతం ఈ సీజన్‌లో అనుకూలంగా ఉండటంతో రైతులకు అనుకూల పరిస్థితులు ఏర్పడినట్లు తెలిపారు. గత ఐదేళ్లలో రైతులు ఎదుర్కొన్న కష్టాలు తిరిగి రాకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. 24 గంటల వ్యవధిలోనే రైతుల ఖాతాల్లో నిధులు జమ చేయడం ప్రభుత్వ కట్టుబాటుకి నిదర్శనమని పేర్కొన్నారు. గత వైసీపీ ప్రభుత్వం రైతుల సమస్యలను అర్థం చేసుకోకుండా, దోచుకునే పాలన సాగించాయన్నారు. మేము రైతులకు మేలు చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. జిల్లా కలెక్టర్లు, వ్యవసాయ శాఖ అధికారులు, మంత్రులు కలిసి రైతుల సమస్యలను పరిశీలించి పరిష్కరించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, తహసీల్దార్ శ్రావణ్‌కుమార్, రైతులు, టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో ప్రజలకు రెట్టింపు లబ్ధి




*(మొదటి పేజీ తరువాయి)*

చేసిందని ఆరోపించారు. వైసీపీ హయాంలో స్ప్రేయర్లు, కల్టివేటర్లు, మైక్రో ఇరిగేషన్ పథకాలు పూర్తిగా మాయమయ్యాయని విమర్శించారు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం వ్యవసాయం, రోడ్లు, నీటి శాఖలతో పాటు వ్యవస్థలన్నింటినీ గాడిలో పెడుతోందన్నారు. రైతుల అకౌంట్లలో ధాన్యం సేకరణకు సంబంధించిన నగదు 24 గంటల్లో జమ చేస్తున్నామని తెలిపారు. జగన్ పాలన చివరికి రాష్ట్రాన్ని రూ.1.30 లక్షల కోట్ల అప్పుల్లో నెట్టినప్పటికీ, కూటమి ప్రభుత్వం ఆర్థిక బాధ్యతలు మోస్తూ హామీలు నెరవేర్చుతోందన్నారు. ఇతర సంక్షేమ పథకాలు పింఛన్లు రూ.4 వేలకు పెంపు, తల్లికి వందనం పథకం, ఆగస్టు 15 నుంచి ఉచిత ఆర్టీసీ ప్రయాణం లాంటి పథకాలు ప్రజలందరికీ ఉపయోగపడే విధంగా అమలవుతున్నాయని చెప్పారు. సోమశిలకు రోజుకు ఒక టీఎంసీ కృష్ణా జలాలు రావడం శుభపరిణామమన్నారు. సోమశిల, కండలేరు జలాశయాలను నింపి రెండు పంటలకు నీరు అందించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు.

## బీద రవిచంద్రకు శుభాకాంక్షలు



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర బీసీ సంక్షేమ కమిటీ చైర్మన్‌గా ఎన్నికైన తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి, శాసనమండలి సభ్యులు బీద రవిచంద్ర యాదవ్‌ను దూదేకుల సంఘం జిల్లా అధ్యక్షులు షేక్ సలీమ్ కలసి శాలువాతో సన్మానించారు. భవిష్యత్‌లో బీద రవిచంద్ర మరెన్నో పదవులు చేపట్టి బీసీలకు న్యాయం చేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మీరా సాహెబ్, గౌరవ అధ్యక్షుడు షేక్ మహబూబ్ బాషా, యూత్ నాయకులు షేక్ షరీఫ్‌లు పాల్గొన్నారు.

## 337 గ్రామ పంచాయతీలో గ్రామసభలు

**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో గల 300 గ్రామాలకు ఆంధ్రప్రదేశ్ స్వమిత్వ ఫేస్ టులో ఎంపికాబడిన రెవెన్యూ గ్రామాల పరిధిలోని 337 గ్రామ పంచాయతీలో శనివారం నుండి ఇంటింటి సర్వే పనులు ప్రారంభించేందుకు గ్రామసభలు నిర్వహించినట్లు జిల్లా పంచాయతీ అధికారి శ్రీధర్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామాల్లోని ప్రజలు వారి ఇంటి కొలతలు తీసుకొని యాజమాన్య హక్కు కల్పించుటకు ఆస్తి హక్కు పత్రాలు ఇచ్చుటకై ప్రజలకు అవగాహన కల్పించుటకు ఈ గ్రామ సభలో చర్చించుట ర్యాలీలు నిర్వహించారు. కావున గ్రామాల పరిధిలోని నివాస గృహాల యజమానులందరూ సర్వేకు సహకరించాలని జిల్లా పంచాయతీ అధికారి కోరారు.

## పెన్నా సిమెంట్ కర్మాగారంలో కార్మికుడు దుర్మరణం

**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** పెన్నా సిమెంట్ పరిశ్రమలో శనివారం జరిగిన ప్రమాదంలో ఉత్తర ప్రదేశ్ రాష్ట్రానికి చెందిన రత్నేష్ (25) అనే కార్మికుడు మరణించారు. ఈ విషయాన్ని స్థానిక ఎస్సై జేపీ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. కర్మాగారంలో భవనంపై వెల్డింగ్ పని చేస్తుండగా కింద పడి ప్రాణాలు కోల్పోయినట్లు ఎస్సై తెలియజేశారు. మృతదేహాన్ని శవ పంచనామా నిమిత్తం జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు

# పింగళి వెంకయ్య 149వ జయంతి వేడుకలు

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో డాక్టర్ ప్రభాకర్ నాయుడు వైద్యశాల నందు శనివారం వివిధ స్వచ్ఛంద సేవ సంస్థల ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం ఆగస్టు 15 స్వతంత్ర దినోత్సవం జనవరి 26 గణతంత్ర దినోత్సవం రోజున మనం మూడు రంగుల మువ్వల జెండాను ఈరోజు ఎదురు వేస్తున్నామంటే పింగళి వెంకయ్య అందించిన బహుమానం జాతీయ జెండా రూపకర్త 149వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. డాక్టర్ ఎన్.ప్రభాకర్ నాయుడు వివిధ స్వచ్ఛంద సేవా సంస్థల నాయకులు మాట్లాడుతూ, కృష్ణాజిల్లా మచిలీపట్నం సమీపంలో బట్ల పెనుమర్రు గ్రామంలో హనుమంతరాయుడు, వెంకటరత్నమ్మ దంపతులకు జన్మించి, అద్వితీయమైన మేధస్సుతో మన భారతదేశానికి అపరిమితమైన సేవలు అందించారని తెలిపారు. ప్రేమను పెంచు అందరికీ పంచు అనే నినాదంతో మన దేశానికి ఎన్నో విశిష్ట సేవలు అందించిన మహా గొప్ప వ్యక్తి అని ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాయపాటి దిలీప్ కుమార్, మైనార్టీ మొగల్ సలీం, ఫేక్ గని



భాష, జి.సురేంద్ర, డి.మధుసూదన్ రావు, లోక్సత్తా మాలకొండ రెడ్డి, దివ్యాంగుల నాయకులు, జాగో సంస్థ, నందిపాటి రమేష్, షేక్ రహీం, దేవరకొండ విజయ్, నాగరాజు, రామచంద్రయ్య, పిఆర్ఓ ఆనంద్ పాల్గొన్నారు.

# వ్యాయామ విద్యను చదివిన వారికే ఉద్యోగం కల్పించాలి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** త్వరలో భర్తీ చేయబోయే డీఎస్సీలో వ్యాయామ విద్యను అభ్యసించిన వారికే ఉద్యోగాలు ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ వ్యాయామ విద్య పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇ.దేవేంద్ర గౌడ్ తెలిపారు. శనివారం జిల్లా జర్నలిస్ట్ భవన్‌లో పాడు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు డీఎస్సీ ప్రకటించినందుకు ధన్యవాదాలని, అయితే వ్యాయామ విద్యకి కల్పించిన స్థానం, ఈ డియస్సిలో మీరు చూపించిన ఖాళీల సంఖ్యకు జీవితాంతం రుణపడి ఉంటామని పేర్కొన్నారు. కానీ వ్యాయమ విద్య ఉపాధ్యాలు ఎక్కువగా ఆటలు మీద ద్యాస ఉంటుందని చదువు మీద తక్కువ ధ్యాస ఉంటుందనీ ఈ డియస్సిలో స్పోర్ట్స్ పర్సన్ కంటే అన్ స్పోర్ట్స్ పర్సన్‌కి ఉపయోగపడేలా సిలబస్ ఉందని దీని వలన స్పోర్ట్స్ అభ్యర్థులకు జాబ్స్ అనేవి తక్కువగా వస్తున్నాయని తెలిపారు. స్పోర్ట్స్ పర్సన్స్ కేవలం చదువుతూ ఆటలు ఆడుతూ ఉంటారని అన్ స్పోర్ట్స్ పర్సన్స్ కేవలం చదువుతూ ఉంటారని చెప్పారు. అందువలన ఈ డియస్సిలో అన్ స్పోర్ట్స్ పర్సన్స్‌కి (గేమ్స్ మీద అవగాహన లేని వారు) ఎక్కువగా ఉద్యోగాలు సాధిస్తారని దీని వలన క్రీడాకారుల ఉనికికే ప్రమాదం ఉందన్నారు. తాము స్పోర్ట్స్ పర్సన్స్ చదువుతాం, ఆటలు ఆడుతాం, నేర్పుతాం కానీ ఎక్కువ తెలివి కలిగిన వాళ్ళం కాదన్నారు. బీటెక్ చేసిన వ్యక్తులకి కనీసం హాజరు లేకుండా బిపిడి పట్టాలని వేరే రాష్ట్రల నుండి, ఆంధ్రప్రదేశ్ లోని కొన్ని కాదు ఆల్మోస్ట్ అల్ అన్నీ ప్రైవేట్ వ్యాయామ కాలేజీల్లో అటెడెన్స్ మేనేజ్ చేస్తూ వాళ్లకి డిస్సీ కోచింగ్, గ్రూప్స్ ప్రిపరేషన్ చేయిస్తూ బీపీడ్ డిగ్రీ సర్టిఫికెట్ పొంది ఈ డియస్సిలో ఆటలు, నేర్పించటం చేతకానీ వ్యక్తులు ఎక్కువగా ఉన్నారని పేర్కొన్నారు. బిపిడి సర్టిఫికెట్ లేని వారు దొంగ సర్టిఫికెట్లు తీసుకొని వచ్చి బిపిడి పోస్టులకు అర్హత సాధించేందుకు చర్యలు చేపడుతున్నారని అటువంటి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జమాల్, కృష్ణమూర్తి, ఏడుకొండలు, ప్రదీప్, శ్రీను, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

# వరద నీటికి ఆంధ్రాలో పంటనష్టం జరిగితే తెలంగాణ బాధ్యత వహించలేదు

### నదుల పరివాహక ప్రాంత హక్కులు తెలంగాణకు సొంతం కాదు : మిడతల రమేష్



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** నదుల వరదకు వేల కోట్ల పంటనష్టం జరిగినప్పుడు తెలంగాణ నేతలకు నదీ పరివాహక హక్కులు గుర్తుకు రావనీ బిజెపి నమామిగంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ అన్నారు. సముద్రంలో కలిసే వరద జలాలను ఆంధ్రప్రదేశ్ వాడుకుంటే తెలంగాణకు నష్టం ఎలా జరుగుతుందో తెలంగాణ అధికారులకే తెలియదు. గోదావరి నీటిలో ప్రతి ఏడు 2వేల నుండి 3వేల టీఎంసీల నీరు సముద్రంలో కలుస్తుంది. అందులో పది శాతం నీటిని ఆంధ్ర భూభాగంలో వినియోగించుకుంటే తెలంగాణ హక్కులు పోతాయని కాంగ్రెస్ బిఆర్ఎస్‌ల నేతలు పోటీపడి బనకచర్ల ప్రాజెక్టును వ్యతిరేకిస్తున్నారు. గోదావరి వరద జలాలులో హక్కులంటూ కృష్ణ నది వరద జలాల వినియోగాన్ని కూడా వ్యతిరేకిస్తున్నారు. వరద ప్రవాహంతో దిగువ రాష్ట్రమైన ఏపీలోని కొన్ని జిల్లాలులో రెండు వేల నుండి నాలుగువేల కోట్ల మేర పంటలు ఆస్తులు కు నష్టం జరుగుతుంది. నదీ పరివాహక ప్రాంతంలో వరద జలాలపై హక్కుల గురించి మాట్లాడే వారు అదే నదుల పరివాహక ప్రాంతాలలో వరదల వల్ల జరిగిన నష్టంలో కూడా భాగస్వాములై ఉండాలి. నీటి సంక్షోభం కరువు సమయాలలో ఎగువ రాష్ట్రమైన తెలంగాణ మానవీయ విలువలను మంటగలిపి ఆంధ్రను ఎండబెట్టి నీరు మళ్లించినప్పుడు నదీ పరివాహక హక్కులు తెలంగాణ నేతలకు గుర్తుకు రాలేదు. వరద జలాలను ఆంధ్ర ప్రాంతంలో వాడుకుంటే అభ్యంతరం చెప్పే నైతిక హక్కు కాంగ్రెస్ బిఆర్ఎస్ నేతలకు లేదని రమేష్ విమర్శించారు. 25 సంవత్సరాల నీటి వినియోగంలో 10 పర్యాయాలు దిగువ ప్రాంత ఆంధ్రప్రదేశ్ వరద నీటిలో మునిగి పంటలు ఆస్తులు రెండు నుండి 4వేల కోట్ల రూపాయల వరకు నష్టపోతూ ఉంది. అనుమతులు లేకుండా తెలంగాణ నీటి ప్రాజెక్టులు నిర్మిస్తున్నప్పుడు ఏపీ పాలకుల మౌన ప్రభావం నేడు ఆంధ్రాలో గోదావరి కృష్ణ వరద జలాల పై కూడా పడిందనీ రమేష్ తెలిపారు.

## పార్థివ దేహానికి నివాళి : ఎమ్మెల్సీ పర్వతరెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు పడుగుపాడులో 16వ డివిజన్ వైసిపి నాయకులు ముదిరెడ్డి లక్ష్మిరెడ్డి మాతృమూర్తి నారాయణమ్మ వయోభారంతో కన్నుమూయడంతో వారి పార్థివ దేహానికి శనివారం వైఎస్ఆర్సిపి నెల్లూరు సిటీ ఇన్‌చార్జ్ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి నివాళులర్పించారు. నారాయణమ్మ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని చంద్రశేఖర్ రెడ్డి భగవంతుని ప్రార్థించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి భగవంతుడు మనో ధైర్యం కల్పించాలని ఆకాంక్షించారు.

## కుల్లూరులో తల్లిపాల వారోత్సవాలు

**కలువాయి, మేజర్‌న్యూస్ :** మండలంలోని కుల్లూరు మెయిన్ అంగన్వాడి కేంద్రంలో కుల్లూరు క్లస్టర్ సూపర్వైజర్ రాజేశ్వరి, అంగన్వాడి టీచర్ తోట రామలక్ష్మి తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ రాజేశ్వరి మాట్లాడుతూ.. పుట్టిన బిడ్డకు తల్లిపాలు అమృతంతో సమానం అన్నారు. పుట్టిన బిడ్డకు గంట లోపు తల్లిపాలు తాగిస్తే బిడ్డకు జరిగే మేలును మెయిన్ అంగన్వాడి కేంద్రంలో పిల్లల తల్లులకు సూపర్వైజర్ వివరించారు. ఈ కార్యక్రమంలో కుల్లూరు క్లస్టర్ అంగన్వాడి టీచర్లు రామలక్ష్మి, పెంచలమ్మ, శైలజ, ఆయాలు లక్ష్మి, సరిత, సునీత, ఏఎన్ఏంలు పాల్గొన్నారు.

## నెల్లూరు వీఆర్ మునిసిపల్ స్కూల్‌ను సందర్శించిన : ఎమ్మెల్సీ పర్వత రెడ్డి



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలోని వీఆర్ మునిసిపల్ స్కూల్‌ను తూర్పు రాయలసీమ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్ర శేఖర్‌రెడ్డి శనివారం సందర్శించారు. పాఠశాలలో టీచింగ్ సిబ్బంది వివరాలను, బోధనా పద్ధతులను.. ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం భోజనం వడ్డించే సిబ్బందితో మాట్లాడి ఆహార నాణ్యత ప్రమాణాలను చంద్రశేఖర్ రెడ్డి అడిగి తెలుసుకున్నారు.

## అనంతసాగరంలో తల్లిపాల వారోత్సవాలు



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన అనంతసాగరం లోని అంగన్వాడి కేంద్రాలలో శనివారం సూపర్వైజర్ శారద ఆధ్వర్యంలో తల్లిపాలు వారోత్సవాలు జరిగాయి. ఈ సందర్భంగా తల్లిపాలు వారోత్సవాలపై తల్లులకి సూపర్వైజర్ శారద అవగాహన కల్పించారు. పుట్టిన బిడ్డకు తల్లులు వెంటనే పాలు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు భాగ్యమ్మ, వెంకట రమణమ్మ, హెల్త్ అసిస్టెంట్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం భోజనం వడ్డించాలి



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం వడ్డించాలని ఎంఈఓలు టి.వెంకటేశ్వర్లు, టీ.శ్రీనివాసులు పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని దళితవాడ ఆదర్శ పాఠశాల సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి చూశారు. అలాగే ఎంఈఓ 1 టి.వెంకటేశ్వర్లు మండలంలోని దాసరిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసి విద్యార్థుల సామర్థ్యాలను పరీక్షించారు. విద్యార్థి మిత్రకెట్లకు సంబంధించి వేలిముద్ర సేకరణ కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఖాదర్బాషా ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## బొమ్మవరంలో స్పౌజ్ పెన్షన్లు పంపిణీ



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** మండలంలోని బొమ్మవరం గ్రామ పరిధిలో మండల తెలుగు దేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి కాసా సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో భర్త లేని భార్యలకు శనివారం పెన్షన్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కె.లక్ష్మీదేవి, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## 6న ప్రత్యేక గ్రీవెన్స్ డే కార్యక్రమం

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఈనెల 6న స్థానిక తహసిల్దార్ కార్యాలయావరణలో ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తహసిల్దార్ రామ్మోహన్ పేర్కొన్నారు. శనివారం కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆత్మకూరు ఆర్డీవో పావనీలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ షాజియా వీఆర్వో షేక్ మాలకొండయ్య బిల్లుపాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక ఆధార్ క్యాంపులు సద్వినిగం చేసుకోండి

**కలువాయి, మేజర్‌న్యూస్ :** కలువాయి మండలంలో ఈనెల 4 తేదీ నుండి 9వ తేదీ వరకు15 సచివాలయాల్లో ఎస్టీలకు ప్రత్యేక ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు.వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఇన్చార్జి ఎంపీడీవో ఎం.భవాని శుక్రవారం తెలిపారు.

మండల వ్యాప్తంగా ఉన్న గిరిజనులందరూ ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే కాకర్ల

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** రైతు సంక్షేమమే ధ్యేయంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు పెట్టుబడి సాయంగా అన్నదాతా సుఖీభవ - పీఎం కిసాన్ పథకాన్ని అమలు చేస్తున్నాయని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. శనివారం వింజమూరులోని సచివాలయం 5 ప్రాంగణంలో అట్టహాసంగా అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 46.5 లక్షల రైతన్నలకు, రూ 2325 కోట్ల లబ్ది చేకూరిందన్నారు. మన జిల్లాలో అన్నదాత సుఖీభవ మొదటి విడత లో మొత్తం 1,95,866 మంది రైతులకు ఒక్కొక్కరికి రూ.5వేల చొప్పున మొత్తం 97.933 కోట్లు రూపాయలు ఆర్థిక సహాయం లభించనుందని తెలిపారు. అదేవిదంగా పీఎం కిసాన్ 20వ విడత కింద జిల్లా వ్యాప్తంగా 1,68,350 మంది రైతులకు ఒక్కొక్కరికి రూ.2వేల చొప్పున 33.67 కోట్ల రూపాయలు ఆర్థిక సహాయం లభించనుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలో ప్రకాశం జిల్లాలోని దర్శి నియోజకవర్గం పరిధిలోని ఈస్ట్ వీరయ్యపాలెం గ్రామంలో ఈరోజు ప్రారంభించారన్నారు. రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలు, అన్ని రైతు సేవ కేంద్రాల్లో ఈ కార్యక్రమం జరగనుందని వివరించారు. అలాగే జాతీయ స్థాయిలో ప్రధాని నరేంద్ర మోదీ వారణాసిలో ప్రారంభించారని తెలిపారు. దీనిద్వారా సాగుదారుల కుటుంబాలు అనగా స్వంతంగా సాగు భూమిని కలిగిన రైతు కుటుంబాలు, ఆర్ఓఎఫ్ఆర్ భూములు సాగుచేసే కుటుంబాలకు రూ.20వేల వార్షికంగా ప్రయోజనం లభిస్తుంది. ఇందులో రూ.6వేల కేంద్ర ప్రభుత్వం నుండి పీఎం కిసాన్ పథకం ద్వారా, రూ.14వేల రాష్ట్ర ప్రభుత్వం నుండి అన్నదాత సుఖీభవ పథకం ద్వారా లభిస్తుందని తెలిపారు. ఈ విడత లో ప్రతి రైతుకు ఏడిఎస్‌బి కింద 5వేలు, పీఎం కిసాన్ కింద 2వేలు కలిపి మొత్తం 7వేల ఆర్థిక సహాయం లభిస్తుందని తెలిపారు. ఒకవేళ ఈ విడతలో అర్హత కల్గిన రైతులు ఆర్థిక సహాయం పొందనట్లయితే మీ సమీపంలో ఉన్న రైతు సేవకేంద్రము ను సంప్రదించి అవసరం అయిన పత్రాలు సమర్పిస్తే మలివిడతలో మొత్తం పొందవచ్చునని వివరించారు. అలాగే 2025-26 సంవత్సరానికి సంబంధించిన ఉదయగిరి నియోజకవర్గంలో అన్నదాత సుఖీభవ సుమారు 44వేల మందికి 30.42 కోట్లు లబ్ది చేకూరింది అన్నారు. మండలాల వారీగా, ఉదయగిరి 4693 మందికి దుత్తలూరు 4396, వరికుంటపాడు 5387, సీతారాంపురం,2881 వింజమూరు 4705 కలిగిరి 7756 కొండాపురం7029 జలదంకి 6622 మంది రైతులు అన్నదాత సుఖీభవ పథకానికి అర్హులయ్యారన్నారు. కోటమే ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తుంది అన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా ఎంతోమంది తల్లులకు లబ్ది చేకూరిందన్నారు. అమ్మ ఒడికి, తల్లికి వందనం పథకానికి పోలిక లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎంతమంది పిల్లలు చదువుతుంటే అంతమంది పిల్లలకు తల్లికి వందనం ద్వారా 13 వేల రూపాయలు జమ చేయడం జరిగిందన్నారు. వైసిపి ప్రభుత్వం అంకెల గారి తప్పు చేసింది ఏమీ లేదు అన్నారు. ఆగస్టు 15 నుండి స్త్రీశక్తి పేరుతో బస్సులో ఉచిత ప్రయాణం సౌకర్యం కల్పించబడుతుందన్నారు. ఏడాది కాలంలో సుపరిపాలనలో రాష్ట్రం అగ్రగామిగా నిలిచిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి, జాయింట్ కలెక్టర్ కే కార్తీక్, ఆర్డీవో వంశీకృష్ణ, తహసిల్దార్ హమీద్, మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, ఎంపీపీ ఇనగనూరి మోహన్ రెడ్డి, సర్పంచ్ సృజన, ఎంపీటీసీ సభ్యులు యాకసిరి భవాని, రైతు అధ్యక్షులు, బొల్లినేని వెంకట రామారావు, ఎస్టీ సెల్ అధ్యక్షురాలు ఆవుల అరుణమ్మ, జిల్లా కార్యనిర్వాహ కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, ఏడి ఏఎం శేషగిరిరావు, ఏవోఏ వాసు, ఉదయగిరి ఏడి జి.లక్ష్మీ పకృతి వ్యవసాయ సిబ్బంది, మండల నాయకులు అధికారులు ప్రజా ప్రతినిధులు ఉన్నారు.



## జిల్లా స్థాయి సదస్సు కరపత్రాలు విడుదల : సీపీఐ జిల్లా కార్యదర్శి




**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** కోనేరు రంగారావు భూ కమిటీ సిఫారసులు,ఇళ్ల స్థలాలు, భూ సమస్యలు అనే అంశంపై ఈనెల 12వ తేదీ టౌన్ హాల్ రీడింగ్ రూమ్ నందు జరుగు జిల్లా స్థాయి సదస్సు కరపత్రాలు సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య... విడుదల చేయడం జరిగింది. అలాగే ఈనెల 17, 18 తేదీల్లో నెల్లూరులో జరుగు జిల్లా మహాసభలు మరియు ఆగస్టు 23 నుంచి 25 వరకు ఒంగోలులో జరిగే రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 12వ తేదీన కోనేరు రంగారావు కమిటీ సిఫారసులు,ఇళ్ల స్థలాలు, భూ సమస్యలు అనే అంశంపై జిల్లా స్థాయి సదస్సును నిర్వహిస్తున్నామని దీనికి సంబంధించిన కరపత్రాలను రామకోట భవన్ నందు సిపిఐ జిల్లా కార్యదర్శి దామా అంకయ్య ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. జిల్లాలో భూ సమస్యలు అధికంగా ఉన్నాయని ప్రతి పేదవానికి ఉండడానికి ఇల్లు వ్యవసాయం చేయడానికి రెండు ఎకరాల భూమి కల్పించడానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలని సూచించారు దున్నేవాడికి భూమి ఉండాలని ఏదైతే సిపిఐ నినాదం ఉందో దానిని అమలుపరిచే విధంగా ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చే విధంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం పోరాటాలు నిర్వహించాలని కోరారు. ఈ నెల 12వ తేదీ జరుగు జిల్లా స్థాయి సదస్సును జిల్లా వ్యాప్తంగా అందరూ కలిసికట్టుగా జనాలు సమీకరించి సదస్సును విజయవంతం చేయాలని తద్వారా జరగబోయే సిపిఐ జిల్లా మహాసభ రాష్ట్ర మహాసభలకు ఉత్తేజం వస్తుందని అన్నారు. అదేవిధంగా జిల్లాలో ఉపాధి హామీ పథకంలో అనేక లక్షల రూపాయల అవినీతి జరిగిందని పేదలకు చందాల్సిన సొమ్మును ప్రభుత్వ అధికారులు దలార్ల చేతుల్లోకి వెళ్లిందని దానిపై సమగ్రమైన సమాచారం సేకరించి పేదలకు చెందాల్సిన డబ్బులు వారికి చెందే విధంగా ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో కృషి చేయాలని తద్వారా మనం పేదలకు న్యాయం చేయవచ్చని అన్నారు అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన సూపర్ సిక్స్ పథకాలను ఎక్కడా అమలు చేయడం లేదని డైవర్షన్ పాలిటిక్స్ తో రాష్ట్ర ప్రభుత్వం నడుస్తుందని స్మార్ట్ మీటర్ల బిగించి పేద ప్రజలను నడ్డి విరగగొట్టడానికి ఈ ప్రభుత్వం పును కొంటుందని సిపిఐ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఎక్కడికక్కడ ప్రజలను చైతన్యవంతం చేసి స్మార్ట్ మీటర్లు వ్యతిరేకించే విధంగా ప్రజలను చైతన్యవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పి.లీలామోహన్, నంది పోగు రమణయ్య, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు షేక్ షాన్వాజ్, యామాల మధు, సయ్యద్ సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మైనింగ్ వద్దు గ్రామ ఆరోగ్యమే ముద్దు




**వరికుంటపాడు, మేజర్‌న్యూస్ :** మైనింగ్ వద్దు.. గ్రామ ఆరోగ్యమే ముద్దు అనే నినాదంతో వరికుంటపాడు పంచాయతీలోని వీధుల్లో మైనింగ్‌కు వ్యతిరేకంగా గ్రామ సర్పంచ్ కొండపోగు దిలీప్ కుమార్ ఆధ్వర్యంలో జేఏసీ, గ్రామస్తులు పోరుబాట పట్టారు. ఆందోళన చేస్తున్న గ్రామస్తులను పోలీసులు అడ్డుకోవడంతో గ్రామంలో పోలీసులు, గ్రామస్తుల మధ్య వాగ్వాదం ఉద్రిక్త నెలకొంది. శాంతియుతంగా ర్యాలీ నిర్వహిస్తుండగా అడ్డుకోవడం ఏంటని గ్రామస్తులు పోలీసులను ప్రశ్నించారు. భాస్కరపురం రెవెన్యూ పరిధిలోని జంగం రెడ్డిపల్లి కొండకు చరిత్ర ఉందని, విడదీయలేని అనుబంధం ఉంది. ఆ కొండపై ప్రభుత్వం మైనింగ్‌కు అనుమతివ్వడంతో జంగంరెడ్డిపల్లి, వరికుంటపాడు గ్రామస్తులు ఆగ్రహానికి గురయ్యారు. గత కొంతకాలంగా గ్రామస్తులు నిరసనలు చేపడుతున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ.. కొండలు, ప్రకృతిని ధ్వంసం చేస్తే పర్యావరణానికి, ప్రజలకు తీవ్ర ప్రమాదమని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియదా అని ప్రశ్నించారు. ప్రకృతి సంపదను రక్షించాల్సిన ప్రభుత్వాలే వాటి విధ్వంసానికి పూనుకోవడం అమానుషమన్నారు. ప్రజాస్వామ్యంలో శాంతియుతంగా ర్యాలీ చేసుకునే హక్కు లేదా అని ప్రశ్నించారు. అనుమతి రద్దు చేయకుంటే మరణమే శరణ్యమని మహిళలందరూ ఆవేదన వ్యక్తం చేశారు. మైనింగ్ జరిగినట్లయితే మా గ్రామ పశువులకు జీవాలకు మేత నీరు ఉండదని వారు తెలిపారు. అలాంటి పరిస్థితుల్లో మాకు జీవనాధారం కోల్పోయి వలసలు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడతాయి అన్నారు. గ్రామ ఆరోగ్యాన్ని నోరులేని జీవాల క్షేమాన్ని కోరుకొని ఈ మైనింగ్ అనుమతిని రద్దు చేయాలని గ్రామస్తులు డిమాండ్ చేశారు.

## జడ్పీలో స్టాండింగ్ కమిటీ సమావేశం



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** జిల్లా ప్రజా పరిషత్ కార్యాలయం నందు శనివారం స్థాయి సంఘాల సమావేశం జడ్పీ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ అధ్యక్షతన నిర్వహించారు. మొత్తం 7స్థాయి సంఘాల సమావేశం ఉదయం 10.30 గం ల నుండి సాయంత్రం 5.30 గంటల వరకు కొనసాగాయి. 1వ స్థాయి సంఘం నందు గ్రామీణ నీటి సరఫరా, పారిశుధ్య శాఖతోసమీక్షించడం జరిగింది. 2వ స్థాయి సంఘం నందు జిల్లా రిజిస్ట్రేషన్ శాఖ, జిల్లా కో-ఆపరేటివ్ శాఖలతో, 3వ స్థాయి సంఘం నందు జిల్లా పశుసంవర్ధక శాఖ, జిల్లా మత్స్యశాఖతో, 4వ స్థాయి సంఘం నందు జిల్లా విద్యా శాఖ, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖతో సమీక్షించడం జరిగింది. 5వ స్థాయి సంఘం నందు స్త్రీ, శిశు సంక్షేమ శాఖతో సమీక్షించారు. 6వ స్థాయి సంఘం నందు విభిన్న ప్రతిభావంతులు, హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ,జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ, జిల్లా ఐటీడిఎ శాఖలతో సమీక్షించారు. 7వ స్థాయి సంఘం నందు పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ శాఖ, జిల్లా పంచాయతీ శాఖతో సమీక్ష నిర్వహించారు. ఈ ఏడు స్థాయి సంఘాల సమావేశం నకు జిల్లాలో గల ప్రభుత్వ విభాగాల అధికారులు హాజరయ్యి వారి వారి విభాగానికి సంబంధించి అనేక అంశాలను వాటి ప్రస్తుత ప్రగతి గురించి హాజరైన సభ్యులకు వివరించారు. సమావేశానికి జిల్లా ప్రజా పరిషత్ సీఈఓ జె.మోహన్ రావు, జడ్పిటిసిలు, నెల్లూరు, తిరుపతి జిల్లాల అధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ బీదను సన్మానించిన డా.మద్దిబోయన



**బోగోలు, మేజర్‌న్యూస్ :** తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ఎమ్మెల్సీ బీద రవిచంద్ర యాదవ్ జేవిఎస్ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు డాక్టర్ మద్దిబోయన శేషాద్రి యాదవ్ సన్మానించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ చైర్మన్‌గా ఎన్నికైన సందర్భంగా బీద రవిచంద్ర యాదవ్ స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి టిడిపి నాయకులు దండిపోయిన శ్రీనివాసరావు యాదవ్, గూడూరు మాజీ సర్పంచ్ వెంకట రత్నం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# మేనిఫెస్టోలో పెట్టిన విధంగా నేతన్నలకు ఉచిత విద్యుత్

## అమలు చేయడంపై హర్షం వ్యక్తం చేసిన నేతన్నలు, చేనేత కుటుంబాలు : బుధవరపు బాలాజీ

**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం మేనిఫెస్టోలో పెట్టిన విధంగా నేతన్నలకు ఉచిత విద్యుత్ అమలు చేయడం చాలా ఆనందం హర్షణీయమని చేనేత కుటుంబాలు, చేనేత సంఘ నాయకులు, చేనేత ఐక్య కార్యాచరణ కమిటీ అధ్యక్షులు బుధవరపు బాలాజీ తెలియజేస్తున్నారు. ఈ సందర్భంగా బుధవరపు బాలాజీ మాట్లాడుతూ.. వ్యవసాయం తర్వాత అతి పెద్ద పరిశ్రమగా గుర్తింపు కలిగిన చేనేత రంగాన్ని లక్షలాది మంది చేనేత కార్మిక కుటుంబాలు క్రీస్తుపూర్వం నుంచి కులవృత్తిగా ఉంచుకొని జీవనోసాగిస్తున్నాయని తెలిపారు. చేనేత రంగం మీద కేంద్ర ప్రభుత్వం విధించిన జీఎస్టీని కూడా పూర్తిగా తొలగించాలని ఈ సందర్భంగా చేనేత కుటుంబాలు కోరుకుంటున్నాయని ఆయన అన్నారు. నెల్లూరు జిల్లాలో 3600 చేనేత మగ్గాలు ఉన్నాయి ఈ మగ్గాలు మీద వస్త్రాలు తయారు చేసే చేనేత కుటుంబాలన్నిటికీ ఉచిత విద్యుత్ పథకం కొంత ఊరట నిస్తుందని ఆయన అన్నారు. అలాగే చేనేత కులాలకు ఒక ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, బ్యాంకు రుణాలు, చిన్న పరిశ్రమలకు ఆర్థిక సహాయం, చేనేత హెల్త్ కార్డులు, ప్రభుత్వ ప్రైవేటు రంగాల్లో చేనేతలకు ఉద్యోగ అవకాశాలు, ఉపృత్తులు వారికి పించిన సదుపాయం కల్పించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి మాజీ సభ్యులు బూదాటి



రాధాకృష్ణయ్య, పద్మశాలి సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సోమగోపాల్, పద్మశాలి సంఘ జిల్లా ఉపాధ్యక్షులు చింతలపూడి పెంచలయ్య, జిల్లా గౌరవ సలహాదారు డాక్టర్ మారం సుధాకర్, అఖిలభారత పద్మశాలి సంఘ కేంద్ర కమిటీ సభ్యులు రామనాథం రాజశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కాసా శ్రీనివాసులు, రాష్ట్ర కార్యనిర్వహ కార్యదర్శి చింతగింజల సుబ్రహ్మణ్యం, జిల్లా కార్యదర్శి చొప్ప మురళి, జిల్లా గౌరవ సలహాదారు నలుమూలు వెంకటేశ్వర్లు, జిల్లా పద్మశాలి సంఘ కమిటీ సభ్యులు చింతగింజలు శ్రీధర్, చేబోలు సురేష్, కాటా బత్తిన రామ్మూర్తి, ఐకా నాగేశ్వరరావు, జొన్నాదుల వేణుగోపాలయ్య, ఇనుకోటి వెంకటరమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# వివిధ అంశాలపై సీడీ, ఎంఏల వీడియో కాన్ఫరెన్స్ సమీక్ష



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ అర్బన్ డెవలప్మెంట్ విభాగం ప్రిన్సిపల్ సెక్రటరీ సురేష్ కుమార్ కమిషనర్ అండ్ డైరెక్టర్ ఆఫ్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డాక్టర్ సంపత్ కుమార్‌లు వివిధ అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశాన్ని శనివారం నిర్వహించారు. కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ కాన్ఫరెన్స్ విభాగం నుంచి నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్, అన్ని విభాగాల అధికారులు సమావేశంలో పాల్గొన్నారు. సమావేశంలో టిడ్కో గృహాల నిర్మాణం, నూతన లబ్ధిదారులకు గృహాల కేటాయింపు, అన్నా క్యాంటీన్ల నిర్వహణ, ఇంటింటి చెత్త సేకరణ, ఆస్తి పన్నుల వసూళ్లు, భవన నిర్మాణాల అనుమతులు, సర్వీస్ లెవెల్ ఇండికేటర్స్, స్వచ్ఛ ఆంధ్ర, స్వర్ణ ఆంధ్ర, రెడ్యూస్, రీ యూజ్, రీ సైకిల్ విధానం, డ్రైను కాలువల పూడికతీత, పచ్చదనం పెంపు, పార్కుల ఏర్పాటు తదితర అంశాలపై నెల్లూరు నగర పాలక సంస్థ ప్రగతిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కమిషనర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి వాటర్ టాక్స్, ట్రేడ్ లైసెన్స్, ఖాళీ స్థలముల పన్నులు, అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ కనెక్షన్స్, మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్, ఆస్తి పన్నులు క్షేత్ర స్థాయిలో పర్యటించి వసూలు చేయాలని ఆదేశించారు. టాక్స్ పరిధిలో లేని వాటిని గుర్తించి టాక్స్ పరిధిలోకి తీసుకుని రావలసిందిగా ఆదేశించారు. ఈ సమావేశంలో ఇంజనీరింగ్ విభాగం ఎస్ఈ రామ్ మోహన్ రావు, డిప్యూటీ కమిషనర్ చెన్నుడు, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ కనకాద్రి, టీడ్కోఅన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# టైపిస్టు కేవీ రమణయ్యకు అభినందనలు వెల్లువ

**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గత 3-1/2 సంవత్సరాలుగా టైపిస్టుగా సేవలు అందిస్తున్న కె.వి రమణయ్య శనివారం నాడు సీనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతి పొంది మండల ప్రజా పరిషత్ కార్యలయం తోటపల్లి గూడూరుకు వెలుతున్నందున కెవి రమణయ్య గౌరవార్ధం నెల్లూరు రూరల్ మండలంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి వి.శైలేంద్ర కుమార్ అధ్యక్షతన సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో మండలంలోని అందరు పంచాయతి కార్యదర్శులు, గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది, కార్యాలయ సిబ్బంది అందరు కలసి సంయుక్తంగా, ఘనంగా నెల్లూరు రూరల్ మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరం నందు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎంపీడీవో వి.శైలేంద్ర కుమార్ మాట్లాడుతూ.. కెవి రమణయ్య సేవలను విశిష్టముగా కొనియాడారు. అదేవిధంగా డిప్యూటీ ఎంపీడీవో వెంకట రమేష్, పంచాయతి కార్యదర్శిలు జి.చిరంజీవి, వి.ప్రసాద్, పి.భరత్, డి.వెంకటేశ్వర్లు, డి.దొరబాబు, వి.శివకుమార్ మాట్లాడుతూ.. కెవి రమణయ్య ఎంతో నిబద్ధతో, ఓపికతో కష్ట పడి పని చేసేవారని,




పంచాయతి కార్యదర్శులకు అండగా ఉండి రెగ్యులర్‌గా ఇంక్రిమెంట్లు, జీతములు సకాలములో అందించడం జరిగిందని తెలిపారు. గ్రామ సచివాలయం వెల్ఫేర్ అసిస్టెంట్ వంశి మాట్లాడుతూ.. కెవి రమణయ్య సేవలు మరువరానివని సచివాలయ సిబ్బందితో ఎంతో గౌరవంగా మాట్లాడే వారని పదోన్నతిపై వెలుతున్నందుకు అభినందనలు తెలియజేశారు.

## టీడీపీ ప్రభుత్వంలో సంక్షేమ పథకాలు అందిస్తున్నాం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** టీడీపీ ప్రభుత్వ హయాంలో సంక్షేమ పథకాలు అందిస్తున్నామని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి అన్నారు. శనివారం సాయంత్రం ఆయన తాళ్లపూడి గ్రామపంచాయతీ లో సుపరిపాలనలో తొలిఅడుగు ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని నిర్వహించారు. మండల పార్టీ అధ్యక్షులు నీలం మల్లికార్జున యాదవ్ తో పాటు పార్టీ జనరల్ సెక్రటరీ శ్రీధర్ రెడ్డి, సీనియర్ నాయకులు, ప్రభుత్వ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎమ్మెల్యే సోమిరెడ్డి మాట్లాడారు. గత ప్రభుత్వం లాగా తమ ప్రభుత్వం లో ఎక్కడ కూడా మోసం లేకుండా పోయిందన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి చేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ స్వప్న, ఎంపీడీవో నాగమణి, వీఆర్వో పవన్, పంచాయతీ కార్యదర్శులు తులసి, ప్రసాదు, అగ్రికల్చర్ ఆఫీసర్ జోత్స్న రాణి, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ షాపుల అద్దె బకాయిలు చెల్లించండి



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థకు చెందిన మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ (ప్రకాశం పంతులు బిల్డింగ్)లో గల షాప్ నెంబర్ 8, (బకాయిలు రూ 386109), షాప్ నెంబర్ 9 (రూ 249522), షాప్ నెంబర్ 13 (రూ 372442) నిర్వాహకులుగా ఉన్న వారు గత కొన్ని సంవత్సరాలుగా నెల్లూరు నగరపాలక సంస్థకు బాడుగలు చెల్లించకుండా ఉన్నందున, వారికి ఇదివరకే చాలాసార్లు నోటీసులు జారీచేసినా, ఎంతకీ సంబంధిత షాపు నిర్వాహకులు స్పందించకపోవడంతో, నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ వై.ఓ నందన్ ఆదేశాల మేరకు, నిర్వాహకులను మొండి బకాయిలుగా పరిగణించి అధికారులు శనివారం చర్యలకు ఉపక్రమించారు. నెల్లూరు నగరపాలక సంస్థ కమిషనర్ ఆదేశాలతో రెవెన్యూ ఇన్స్పెక్టర్ సి.వి.ఎస్ కిరణ్ ఆధ్వర్యంలో సచివాలయ సిబ్బందితో కలిసి 8, 9,13 నెంబర్ల గల షాపులను సీజ్ చేశారు. ఈ సందర్భంగా రెవెన్యూ ఇన్స్పెక్టర్ కిరణ్ మాట్లాడుతూ.. భవన యజమానులు, అద్దెదారులు సకాలంలో నగరపాలక సంస్థకు చెందిన అన్ని రకాల పన్నులను వెంటనే చెల్లించి నెల్లూరు నగరపాలక సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సచివాల అడ్మిన్ కార్యదర్శులు దివ్య, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## కావలి సబ్ జైల్లో న్యాయ విజ్ఞాన సదస్సు



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో శనివారం కావలి సబ్జైల్ ఆవరణంలో న్యాయ విజ్ఞాన సదస్సును ఉన్న ఖైదీలకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన న్యాయవాది సాయి ప్రసాద్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు జీవితంలో తప్పులు అనేవి సహజమని ఇక్కడికి వచ్చిన తర్వాత ప్రతి ఒక్కరు ప్రతివర్తన చెంది చెడు వ్యసనాలకు చెడు అలవాట్లకు దూరంగా ఉండి మంచి ప్రవర్తన కలిగి సమాజంలో చవా జీవన స్రవంతి లో కలిసి పోవాలని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు రాయితీ పథకాలు ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పిఎల్‌సి హెచ్ అశోక్, జెల్ సూపర్డెంట్ చిన్న సుబ్బయ్య, జైల్ సిబ్బంది రిమాండ్ లో ఉన్న వారు పాల్గొన్నారు.

## బీటీఏ ఆవిర్భావ దినోత్సవాన్ని జయప్రదం చేయండి



**కావలి, మేజర్‌న్యూస్ :** బహుజన టీచర్ అసోసియేషన్ 25వ వసంతంలోకి అడుగుపెడుతున్న సందర్భంగా ఆదివారం కావలి పెన్షనర్స్ బిల్డింగ్ నందు అంగరంగ వైభవంగా జరుగుతున్న ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జిల్లా నలుమూలల నుండి బిటిఏ నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని బీటీఏ జిల్లా అధ్యక్షులు మణి సుబ్బు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ముఖ్యఅతిథిగా కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పాల్గొంటారని తెలిపారు. బీటీఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు పి.లక్ష్మయ్య మాట్లాడుతూ, బహుజనుల ఆత్మగౌరం కోసం ఏర్పడిన బిటిఏ 25 సంవత్సరాల పాటు నిర్విరామంగా బహుజనుల హక్కుల కోసం పోరాడుతున్న ఏకైక సంస్థ బీటీఏ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎద్దు బ్రహ్మయ్య జిల్లా కార్యదర్శి టి.రవి, డి.రమణయ్య డి.జ్ఞాన శేఖర్ జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి ఎం.ఆనంద్ రావు కావలి మండల అధ్యక్షులు శశి, ప్రధాన కార్యదర్శి శివకృష్ణ, మండల నాయకులు ఆర్ కోటేశ్వరరావు, ఏ.సురేష్ బాబు, ఏ.తిరుమలేష్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు ఇచ్చినమాట నిలుపుకున్న కూటమిప్రభుత్వం

**ఆత్మకూరు రైతులకు 23.20కోట్లు : ప్రసంగించిన నాయకులు**



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో ప్రజలకు ఎన్నికలసమయంలో ఇచ్చిన హామీలను నిలుపుకుంటున్న ఘనత తమ కూటమి ప్రభుత్వానిదేనని ఆత్మకూరు వ్యవసాయ మార్కెట్‌కమిటీ చైర్మెన్ ఆరికట్ల జనార్ధన్‌నాయుడు తదితరులు పేర్కొన్నారు. మండల వ్యవసాయాధికారి కె.కిషోర్‌బాబు ఆధ్వ ర్యంలో శనివారం స్థానిక ఏఎంసి కార్యాలయంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడులు రైతులకు అన్నదాత సుఖీభవ నిధులను విడుదలచేసే కార్యక్రమాన్ని టివి ద్వారా వీక్షించారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో జనార్ధన్‌నాయుడు, ఇన్‌చార్జ్ ఏడిఏ శైలజ, పట్టణ తెలుగుదేశం అధ్యక్షుడు తుమ్మల చంద్రారెడ్డి, మండలా ధ్యక్షుడు కేతా వేణుగోపాల్‌రెడ్డి, మండల టిడిపి అధ్యక్షుడు సుంకర పెంచల చౌదరి, రాష్ట్ర తెలుగుమహిళ నాయకురాలు పులిమి శైలజారెడ్డి, సంగం మండల టిడిపి అధ్యక్షుడు బాణా శ్రీనివాసులురెడ్డి, కౌన్సిలర్ సూరా భాస్కరరెడ్డి, తదితరులు ప్రసంగించారు. ఆత్మకూరు నియోజకవర్గంలో 34223 మంది రైతులకు 23కోట్లా,20లక్షలా57వేలరూపాయలు రైతుల ఖాతాల్లో జమఅయ్యాయని అధికారులు పేర్కొని అందుకుసంబంధించిన మెగా డిడిని నాయకులకు అందజేశారు. తమ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు వృద్ధులు, వికలాంగులు, వితంతు వులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్థులకు పెన్షన్ పెంచి ప్రతినెలా 1వతేదీనాడే వారి ఇళ్ళవద్దనే పంపిణీ చేస్తున్నామన్నారు. మహిళలకు గ్యాస్‌సిలిండర్లను ఉచితంగా ఇచ్చామని, మెగా డిఎస్‌సి నిర్వహించాలమని, ఎందరు పిల్లలు చదువుకుంటున్నా వారి తల్లుల ఖాతాల్లో తల్లికివందనం నగదు జమ చేశామన్నారు. నేడు రైతులకు అన్నదాతసుఖీభవ నగదును వారి ఖాతాల్లో సమచేశామన్నారు. ఈనెల15న మహిళలకు ఉచితబస్ సౌకర్యం కల్పించనున్నామని నాయకులు పేర్కొన్నారు. గత ప్రభుత్వ నిర్వాకం వలన ఆర్థికంగా రాష్ట్రం దివాళా తీసినా అపారఅనుభవశాలి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌లు ప్రధాని నరేంద్రమోడీ సహకారంతో అమరావతి రాజధాని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం ,రోడ్లు తదితర అభివృద్ధి సాధిస్తూనే అన్నివర్గాల ప్రజలకు సంక్షేమఫలాలు అంద జేస్తున్నారని వారు పేర్కొన్నారు. ఏడాదిలోనే తమ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలుచేస్తుందని, రానున్న నాలుగేళ్ళలో మరింతగా అనూహ్యం గా అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలుచేస్తారని, ఆత్మకూరు నియోజకవర్గంలో రాష్ట్ర దేవాదాయశాఖా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అనూహ్యంగా అభివృద్ధి చేస్తున్నారని వారు పేర్కొన్నారు. అన్నదాతసుఖీభవ నగదు జమచేయడంతో రైతుల కళ్ళలో ఆనందం వెల్లివిరుస్తుందన్నారు. ఈకార్యక్రమంలో అనంతసాగరం, ఏఎస్‌పేట, చేజర్ల మండల తెలుగుదేశం అధ్యక్షులు మెట్టుకూరు కృష్ణారెడ్డి, అబ్బూరు రమేష్‌నాయుడు, షేక్ శిరాజు ద్దీన్, కౌన్సిలర్లు కొప్పోలు రమాదేవి, దగ్గుమాటి శివకోటారెడ్డి, మండల వ్యవసాయధికారులు కె.కిషోర్‌బాబు (ఆత్మకూరు). జె.సురేష్‌బాబు, కవిత(మర్రిపాడు), శశిధర్(సంగం), నియోజకవర్గ వ్యవసాయాధి కారిణి పి.చంద్రభాను, ఏయివోలు, విఏఏలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకళ్ళలో ఆనందం చూపిన అన్నదాతసుఖీభవ : దావా

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** కూటమి ప్రభుత్వం అన్నదాతసుఖీభవ నిధు లను ఖాతాల్లో జమచేయడంతో రైతులకళ్ళల్లో ఆనందం వెల్లివిరిసిందని రాష్ట్ర తెలుగుదేశం నాయకుడు, సర్వేపల్లి నియోజకవర్గ టిడిపి పరిశీల కులు దావా పెంచలరావు పేర్కొన్నారు. శనివారం ఆత్మకూరు మండలం కరటంపాడులో అన్నదాతసుఖీభవ నిధులవిడుదల కార్యక్రమాన్ని టివిలో వీక్షించారు. ఈసందర్భంగా పెంచలరావు ప్రసంగిస్తూ రైతులకు ప్రధాని నరేంద్రమోడీ 2వేలరూపాయలు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు 5వేల రూపాయలవంతున మొత్తం 7వేలరూపాయలు రైతుల ఖాతాల్లో జమ అయిందన్నారు. తమ ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోనే పెన్షన్లపెంపు, మెగా డిఎస్‌సి, ఉచిత గ్యాస్‌సిలిండర్లు, తల్లికివందనం కార్యక్రమాలు అమలుచేసిందని, తాజాగా అన్నదాతసుఖీభవ కార్యక్రమం అమలు చేశారని పేర్కొన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళుగా కూటమి ప్రభుత్వం వ్యవహరిస్తుందని, ప్రజాసమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని, గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లు నిర్మిస్తున్నారని, రాజధాని అమరావతి, పోలవరం ప్రాజెక్టుల నిర్మాణం శరవేగంగా సాగుతుందన్నారు. ఆత్మకూరు నియోజకవర్గంలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అనూహ్యంగా అభివృద్ధి సాధిస్తున్నారని దావా పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కరటంపాడు సర్పంచ్ పూనుగుంట రేవతి, పంచాయతీ కార్యదర్శి షఫీ, విఏఏ మహ్మద్‌హనీఫ్, ఆరవేడు మాజీ ఎంపిటిసి మెంబర్ గోగిరెడ్డి పెంచలరెడ్డి, నాయకులు వైద్యుల జయరామిరెడ్డి, బండి అంకిరెడ్డి, పఠాన్ గౌస్‌బాషా. పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

బిడ్డలకు తల్లిపాలు శ్రేష్టం..

## అందరూ పాటించడం అనివార్యం



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** పుట్టిన బిడ్డలకు తమ తల్లిపాలు అత్యంత శ్రేష్టమని, గర్భిణీలు, బాలింతలు తప్పకుండా అవగాహ కలిగి పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆత్మకూరు ఐసిడిఎస్ సిడిపివో పి.సునీలత పేర్కొన్నారు. తల్లిపాలవారోత్సవాల్లో భాగంగా శనివారం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని పేరారెడ్డిపల్లి అంగన్‌వాడీ కేంద్రం వద్ద అవగాహనా ర్యాలీ, సదస్సు నిర్వహించారు. అతిథిగా మున్సిపల్ కౌన్సిలర్ మాదాల శ్రీనివాసులునాయుడు పాల్గొన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు రూపొందించిన మాతాశిశుప్రతిమను సిడిపివో, కౌన్సిలర్ ఆవిష్కరించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు ఏర్పాటుచేసిన పౌష్టికాహార ప్రదర్శనను వారు తిలకించారు. ఈసందర్భంగా సిడిపివో సునీలత మాట్లాడుతూ తల్లిపాలలో విటమిన్లు, రోగనిరోధక శక్తి ఉంటాయని, పుట్టిన బిడ్డలకు తమ తల్లులు గంటలోపే తమ పాలను ఇవ్వాలని, ఆరునెలల వరకు బిడ్డలకు తల్లిపాలనే ఇవ్వాలని, అనంతరం అదనపు ఆహారం ఇవ్వాలని సూచించారు. తల్లులు తమ పాలను బిడ్డలకు ఇచ్చే విషయంలో ఏమాత్రం నిర్లక్ష్యం, అలసత్వం పాటించారాదని సునీలత సూచించారు. బిడ్డపుట్టగానే తల్లి ముర్రుపాలలో కొలస్ట్రిమన్ అనే ప్రోటీన్ ఉంటుందని, అది పిల్లల మెదడువికాసానికి ఉపయోగపడుతుందని సిడిపివో పేర్కొన్నారు. బిడ్డలకు తల్లిపాలు అత్యంత ప్రయోజనకరమైనందునే ఈవిషయమై ముమ్మరంగా సదస్సులు, ర్యాలీల ద్వారా అవగాహన కల్పిస్తున్నామని ఆమె పేర్కొన్నారు. కౌన్సిలర్ మాదాల శ్రీనివాసులునాయుడు ప్రసంగిస్తూ ఇలాంటి సదస్సులద్వారా మహిళలు తగిన అవగాహన పెంపొందించుకోవాలని, అంగన్‌వాడీ కేంద్రాలద్వారా ఇచ్చే పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్ జి.కస్తూరి తల్లిపాల విశిష్టతను గురించి వివరించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు వేణుకుమారి, వాణి, మస్తానమ్మ, లక్ష్మినారాయణమ్మ, పలువురు గర్భిణీలు, బాలింతలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# సవాళ్ళను అధిగమిస్తేనే ఉన్నత శిఖరాలు

**▸ లక్ష్యసాదనలో ముందుకుసాగాలి ▸ ముగిసిన మెగాజాబ్‌మేళా,1200మందికి ఉద్యోగాలు : మంత్రి ఆనం**



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** యువత సవాళ్ళను అధిగమిస్తేనే ఉన్నతశిఖరాలు చేరుకుంటారని, లక్ష్యసాధనలో ముందుకు సాగాలని, ధృఢసంకల్పంతో పయనిస్తే తప్పకుండా ఉజ్వల భవిష్యత్తు పొందగలరని రాష్ట్ర దేవాదాయశాఖామంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఆత్మకూరులోని ఆంధ్రాఇంజనీరింగ్ కాలేజిలో రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, డిఆర్‌డివో మాజీ చైర్మెన్, ప్రభుత్వ సలహాదారు డాక్టర్ గుండ్రా సతీష్‌రెడ్డిల సహకారంతో శుక్రవారం ఏర్పాటుచేసిన భారీజాబ్‌మేళా శనివారం సాయంత్రం ముగిసింది. మంత్రి అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఈ జాబ్‌మేళాను ఏర్పాటు చేయగా దాదాపు100 రాష్ట్ర, దేశీయ కంపెనీలవారుఉ పాల్గొన్నారు. ఆత్మకూరు, ఉదయగిరి, బద్వేలు ప్రాంతాలనుండి దాదాపు 3500 మందికిపైగా అభ్యర్థులు హాజరుకాగా ఇంటర్వ్యల అనంతరం 1200మంది ఉద్యోగాలకు ఎంపికయ్యారు. శనివారం కార్యక్రమ స్పెషల్ ఆఫీసర్, ఆర్డీవో భూమిరెడ్డి పావని ఆధ్వర్యంలో ముగింపు సభ నిర్వహించగా మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ప్రభుత్వ సలహాదారు సతీష్‌రెడ్డిల చేతులమీదుగా ఎంపికైన అభ్యర్థులకు నియామకపత్రాలను అందజేశారు. ఈసందర్భంగా మంత్రి రామనారాయణరెడ్డి ప్రసంగిస్తూ వెనుకబడిన మెట్టప్రాంత యువతకు ఉద్యోగావకాశాలు కల్పించాలన్న లక్ష్యంగా ఎంతో వ్యయప్రయాసలతో అధికారులు, ప్రజాప్రతినిధులు , నాయకుల సమిష్టి సహకారంతో మెగా జాబ్‌మేళాను అందుబాటులోకి తెచ్చి ఆత్మకూరులో నిర్వహించామన్నారు. ముఖ్యమంత్రి స్ఫూర్తితో, మానవవనరులశాఖా మంత్రి నారాలోకేష్ ఆలోచనమేరకు, సతీష్‌రెడ్డి సహకారంతో ఈజాబ్‌మేళా నిర్వహించి 1200మందికి ఉద్యోగావకాశాలు కల్పించామని, ఎంతో సంతృప్తికరంగా ఉందని రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. ఈ ఉద్యోగాలను పొందిన యువతీయువకులు సద్వినియోగం చేసుకోవాలని ఆనం సూచించారు.

### ఉద్యోగాల్లో చేరితేనే జాబ్‌మేళాకు సార్ధకత : డాక్టర్ సతీష్‌రెడ్డి

ఎంపికైన యువతీయువకులు అందరూ ఎంపికైన కంపెనీల్లో ఉద్యోగాల్లోచేరితేనే ఈ జాబ్‌మేళాకు సార్ధకత ఉంటుందని ప్రభుత్వ సలహాదారు జి.సతీష్‌రెడ్డి పేర్కొన్నారు. 100కంపెనీలు మనే ముంగిటకే వచ్చి 1200మందికి ఉద్యోగాలివ్వడం సాధారణమైన విషయం కాదని ఆయన పేర్కొన్నారు. నియామకపత్రాలు పొందినవారంతా తప్పకుండా ఆయా ఉద్యోగాల్లో చేరాలని, విధులు ప్రారంభించి మంచి భవిష్యత్తు పొందాలని ఆయన సూచించారు. ఏదేని ఉద్యోగాల్లో సమస్యలుంటే మంత్రి దృష్టికి తేవాలని ఆయన సూచించారు. ఉద్యోగాలు పొందినవారిలో ఆనందం వెల్లివిరిసింది. ఉద్యోగాలకోసం ఎదురు చూస్తున్న నిరుద్యోగయువతీయువకులు తమ వద్దనే ఇంటర్వ్యూలకు హాజరై ఉద్యోగాలు పొందడంతో అత్యంత సంతోషం వ్యక్తం చేయసాగారు. ఈ ఉద్యోగాల వలన తమ కుటుంబాల ఆర్థికపరిస్థితులు మెరుగవుతాయని పలువురు అభిప్రాయపడ్డారు. జాబ్‌మేళాలో ఏమాత్రం కనీస అసౌకర్యం లేకుండా మంత్రి ఆనం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని రెండు రోజులపాటు వాహనసౌకర్యం, అధికంగా కౌంటర్ల ఏర్పాటు, ఉపాహారం, భోజనవసతి తదితర అన్ని సౌకర్యాలు కల్పించారు. ఈమెగా జాబ్‌మేళాకు సహకరించిన వారందరికీ మంత్రి ఆనం పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆనం కైవల్యారెడ్డి, కార్యక్రమ స్పెషల్ ఆఫీసర్,ఆర్డీవో భూమిరెడ్డి పావని, కోఆర్డినేటర్, తహశిల్దారు పి.పద్మజాకుమారి, జిల్లా ప్లేస్‌మెంట్ అధికారి ఖయ్యూం, మోటర్‌వెహికల్ ఇన్స్‌పెక్టర్ ఎం.రాములు, విదేశీకంపెనీల ప్రముఖులు కన్నన్, శ్రీనివాసన్, మున్సిపల్ చైర్మెన్ గోపారం వెంకటరమణమ్మ, ఆత్మకూరు, అనంతసాగరం, ఏఎస్‌పేట ఎంపిడివోలు రఫీఖాన్, ఐజాక్‌ప్రవీణ్, ప్రసన్నకుమారి, తెలుగుదేశం నాయకులు తాళ్ళూరు తుమ్మల చంద్రారెడ్డి, దావా పెంచలరావు, పులిమి శైలజారెడ్డి, సుంకర పెంచలచౌదరి, కేతా విజయభాస్కర్‌రెడ్డి, ఆరికట్ల జనార్ధన్‌నాయుడు, మెట్టుకూరు కృష్ణారెడ్డి, అబ్బూరు రమేష్‌నాయుడు, తోడేటి వెంకటయ్య, పరిటాల సత్యం, కొప్పోలు రమణమ్మ, కొర్రపాటి మంజులా నాయుడు, మద్దినేని నారాయణ, శాఖమూరు నారాయణ, ఇందూరు వెంకటరమణారెడ్డి, పూనుగుంట ధనుంజయ, కొండ్రెడ్డి రమణారెడ్డి, బాణా శ్రీనివాసులురెడ్డి, బిజెపి నాయకులు కర్నాటి ఆంజనేయరెడ్డి, కుడుముల సుధాకర్‌రెడ్డి, కరటంపాటి సుధాకర్, కౌన్సిలర్లు సూరా భాస్కరరెడ్డి, కొప్పోలు రమాదేవి, మహబూబ్‌బాషా, పొడమేకల పెంచలయ్యయాదవ్, గౌస్‌బాషా, శివకోటారెడ్డి, రాజశేఖర్, గంధళ్ళ వేణు, పలువురు అధికారులు, నాయకులు, నిరుద్యోగ యువతీయువకులు, ఆంధ్రా ఇంజనీరింగ్ కాలేజి ప్రిన్సిపాల్, సిబ్బంది, విద్యార్థులు, సచివాలయాల సిబ్బంది, అన్నిమండలాల అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాత సుఖీభవ అమలుతో పండుగ వాతావరణం

● రైతు సంక్షేమమే కూటమి ప్రభుత్వ అజెండా

● రూరల్ నియోజకవర్గంలో 5299 మంది రైతన్నలకు రూ.3.50కోట్లు ఆర్థికసాయం



**నెల్లూరు రూరల్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ మొదటి విడత ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతులమీదుగా విడుదల చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని సౌత్ మోపూర్ గ్రామంలో నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని అన్నదాత సుఖీభవ లబ్ధిదారులు 5299 మందికి 3 కోట్ల 50 లక్షల రూపాయలు మొదటి విడత రైతుల ఖాతాలోకి జమ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా నెల్లూరు రూరల్ మండల ఎంపీపీ బూడిద విజయ్ కుమార్, వేదగిరి లక్ష్మీనరసింహస్వామి ఉత్సవ కమిటీ చైర్మన్ ఇందుపూరు అచ్యుత్ రెడ్డి, కో ఆప్షన్స్ సభ్యులు అల్లాబక్ష, టీడీపీ నెల్లూరు మండల కన్వీనర్ పముజుల ప్రదీప్ మాట్లాడుతూ.. ప్రధాని మోడి, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే అర్హులైన ప్రతి రైతు అకౌంట్లో అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ పథకాలకు సంబంధించి తొలివిడతగా 7వేల రూపాయలు జమ అవుతాయన్నారు. అనంతరం నెల్లూరు సహాయ వ్యవసాయ సంచకులు బి.శ్రీదేవి, నెల్లూరు రూరల్ మండలం వ్యవసాయ అధికారి ఎస్వి నాగమోహన్ మాట్లాడుతూ.. ఏదైనా సాంకేతిక కారణాలతో అకౌంట్లో డబ్బులు పడకపోతే సమీప సచివాలయ సిబ్బంది లేదా 155251 టోల్ ఫ్రీ నెంబర్‌తో సంప్రదించాలని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కనుపూర్ కెనాల్ ప్రాజెక్ట్ కమిటీ వైస్ చైర్మన్ తుళ్లూరు రామయ్య సౌత్ మోపూర్ గ్రామ ఉపసర్పంచ్ చల్లా నరసయ్య, గ్రామ టిడిపి అధ్యక్షుడు అన్నం సుధాకర్ గౌడ్, నాయకులు మనవరం భాస్కర్, మండల విస్తరణ అధికారులు శ్రీనివాసులు, శివప్రసాద్, చంద్రశేఖర్, మౌనిక, భారతి, సుజిత తదితరులు పాల్గొన్నారు.



# తల్లిపాలు బిడ్డకు సంజీవని లాంటివి

**వింజమూరు, మేజర్‌న్యూస్ :** ఊటుకూరు పంచాయతీ తక్కెళ్ళపాడు గ్రామంలో శంఖవరం పంచాయతీ శంకవరం వింజమూరు పంచాయతీ బీసీ కాలనీ కాటేపల్లి పంచాయితీ తమిదపాడు గ్రామాలలోని అంగన్వాడి కేంద్రాలలో శనివారం తల్లిపాల వారోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆయా అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమానికి ప్రభుత్వ వైద్యాధికారి డాక్టర్ మురళి సూపర్వైజర్ షకీలా తేజస్వినిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఉత్తర్వుల మేరకు ఈ ఏడాది తల్లిపాలకు మద్దతునిచ్చే స్థిరమైన వ్యవస్థలను ఏర్పాటు చేసి తల్లిపాల సంస్కృతి ప్రోత్సాహానికి ప్రాధాన్యతనిద్దాం అనే నినాదంతో ప్రపంచ తల్లిపాల వారోత్సవంను నిర్వహించుకుంటున్నామని తెలిపారు తల్లిపాలు బిడ్డలకు చాలా సురక్షితమైనవని అంతేకాకుండా రోగనిరోధక శక్తిని పెంపొందిస్తాయని తెలిపారు. బిడ్డ పుట్టిన వెంటనే అరగంట లోపల తల్లిపాలు ఇవ్వాలని తెలిపారు తల్లి పాలు ఇవ్వడం వల్ల బ్రెస్ట్ క్యాన్సర్ పాలిచ్చే తల్లులకు రొమ్ము క్యాన్సర్ ప్రమాద స్థాయి తగ్గిస్తుందని గర్భాశయం అండాశయంలో క్యాన్సర్ను నిరోధిస్తుందని కణజాలంలో ఈస్ట్రోజన్ తక్కువగా ఉత్పత్తి కావడంతో ఈ పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ముర్రుపాలు బిడ్డకు తాపించడం వల్ల తల్లి బిడ్డకు ఎముకల వ్యాధి నియంత్రణకు దోహదపడతాయని తెలిపారు. నవజాత శిశువు జన్మించిన తర్వాత తల్లికి వచ్చే ముర్రుపాలు బిడ్డకు తప్పక తాగించాలన్నారు. అందులో ఎన్నో పోషకాలు విటమిన్లు ఉంటాయని పిల్లల ఎదుగుదలకు తల్లిపాలు శ్రేష్టమని తెలిపారు. చిన్నారుల్లో రోగనిరోధక శక్తిని పెంచే గుణం తల్లిపాలలో ఉందన్నారు ఊబకాయం కూడా నిరోధించడమే కాకుండా మెదడు చురుకుగా పనిచేసే విధంగా తల్లిపాలు దోహదపడతాయని తెలిపారు. బిడ్డకు తల్లిపాలు ఆరోగ్యప్రదాయంగా పనిచేస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యాధికారి మురళీధర్ హెల్త్ సూపర్వైజర్ లలితమ్మ హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటసుబ్బయ్య ఎంఎల్‌హెచ్‌పిఓ సుశీల అంగన్వాడీ కార్యకర్తలు ఎం.చెన్నమ్మ సరస్వతి బి.రమణమ్మ బి.మౌనిక బీసీ కాలనీ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కల్పన. తల్లులు చిన్నారులు తదితరులు ఉన్నారు.

# మానవత్వం పరిమళించిన వేళ

## పేద విద్యార్థినికి న్యాయమూర్తి ల్యాప్‌ట్యాప్ బహూకరణ




**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** న్యాయమూర్తులు అంటే నాలుగు గోడల మధ్య ఉండి తీర్పులు ఇచ్చే వ్యక్తులుగా ప్రసిద్ధి అయితే కాలం మారింది న్యాయమూర్తులు సైతం అవసరమైన సందర్భంలో ప్రజలకు ముఖ్యంగా పేద ప్రజలకు ఏ అవసరాలు వచ్చినా వారి కోసం మనసుపెట్టి ఆలోచించే పరిస్థితి ఏర్పడింది ముఖ్యంగా లోక్ అదాలత్ ఏర్పడిన తర్వాత న్యాయమూర్తులు న్యాయవాదులు సామాన్య జనం సైతం ఒక్కటై వారి సమస్యలను నేరుగా న్యాయమూర్తుల ద్వారా పరిష్కారం తెలుసుకునే పరిస్థితి ఇది చాలా సంతోషకరమైన పరిణామం వివరాల్లోకి వెళితే ఒక పేద విద్యార్థిని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జీ శ్రీనివాస్ కు ఒక లేఖ రాశారు తాను బీటెక్ చదువుకుంటున్నానని తన తన తల్లిదండ్రులకు ఆర్థిక స్తోమత లేదని తనకు ల్యాబ్ టాప్ ఇప్పించవలసిందిగా కోరింది న్యాయమూర్తి వెంటనే స్పందించి లోక్ అదాలత్ న్యాయమూర్తి కే.వాణి సహకారంతో దాతలను సంప్రదించి ఆ విద్యార్థినికి లాప్టాప్ బహుకరించారు శనివారం సాయంత్రం ఆ విద్యార్థికి న్యాయమూర్తి శ్రీనివాస్ లాప్టాప్ బహుకరిస్తుంటే అక్కడ ఉన్న అందరి కళ్ళు చెమ్మగిల్లాయి ఒక విద్యార్థిని కోసం న్యాయమూర్తి చేసిన కృషి ప్రశంసనీయమని పలువురు పేర్కొన్నారు. వివరాలిలా ఉన్నాయి.. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం జిల్లా కోర్టు ప్రాంగణంలో న్యాయ విజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సదస్సులో జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.శ్రీనివాస్ మాట్లాడుతూ.. నెల్లూరు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థకు ఒక అర్జీ వచ్చిందని ఆ అర్జీ చూడగా అందులో వరంగల్ చెందిన అమ్మాయి గండి బోయిన దివ్య బీటెక్ రెండవ సంవత్సరం చదువుతున్నానని తనకు చదువుకునేందుకు స్తోమత లేదని అందుకు లాప్టాప్ ఇప్పించగలరని న్యాయ మూర్తికి ఒక లేఖ రాసింది. అందుకు స్పందించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి దాతలను సంప్రదించగా అందుకు స్పందించిన కావలి విశిష్ట కాలేజ్ కరస్పాండెంట్ సుధాకర్ ముందుకు వచ్చి లాప్టాప్‌ను జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి ద్వారా ఆ అమ్మాయికి లాప్టాప్ ను బహుకరించారు. తదుపరి స్టేట్ బ్యాంక్ వారు ప్రజల సౌకర్యార్థం ఉన్నటువంటి స్కీముల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు ప్రధాన న్యాయమూర్తులు, న్యాయమూర్తులు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ అయ్యప్ప రెడ్డి స్టేట్ బార్ కౌన్సిల్ మెంబర్ వేనాటి చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ కరిమెద్దల నరసింహారెడ్డి సైకాలజిస్ట్ సభను ఉద్దేశించి ప్రసంగించి ప్రజలను ఉత్తేజపరిచారు.

# టీడీపీ ఇన్ఫ్‌లెన్సర్‌ను పరామర్శించిన వీబీఆర్



**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** స్థానిక 42వ డివిజన్ టీడీపీ ఇన్ఫ్లు లెన్సర్ ఎస్.కె రియాజ్ గుండె శాస్త్ర చికిత్స జరిగిన విషయం తెలుసుకున్న వేమిరెడ్డి భాస్కర్‌రెడ్డి శనివారం నేరుగా ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా విబిఆర్ నీకే కష్టం వచ్చినా నేనున్నా.. అధైర్య పడవద్దు.. ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా.. అంటూ భరోసా కల్పించారు. అనంతరం ఆరోగ్య పరిస్థితులపై ఆరా తీసి, ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని సమయపాలన పాటిస్తూ వైద్యుల సలహాల మేరకు మందులు వాడాలని కార్యకర్తకు సూచించారు. ఏ అవసరం వచ్చినా తాను అండగా ఉంటానని రియాజ్ కుటుంబా సభ్యులకు భరోసా కల్పించారు. విజయ భాస్కర్‌రెడ్డి కార్యకర్త నివాసానికి రావడం పట్ల రియాజ్ కుటుంబ సభ్యులు స్థానిక టిడిపి ముఖ్య నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఆయనతోపాటు 42వ డివిజన్ కోఆర్డినేటర్ మైనుద్దీన్, మైనార్టీ నాయకులు ఎస్.కె కాలేశా ఖలీల్ తదితరులు ఉన్నారు.

# దేశాభివృద్ధి లక్ష్యంగా బీజేపీ ప్రభుత్వం

## రైతులకు అండగా పీఎం కిసాన్ : కన్వీనర్ మురళిరెడ్డి



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** దేశాభివృద్ధి లక్ష్యంగా బిజెపి ప్రభుత్వం పని చేస్తుందని మర్రిపాడు మండల కన్వీనర్ మురళి రెడ్డి అన్నారు. భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పీఎం కిసాన్ నిధులు విడుదల సందర్భంగా చిన్న మాచనూరు రైతు సేవ కేంద్రంలో శనివారం ఆ పంచాయితీ రైతులకు వీడియో ద్వారా తెలికించేందుకు ఏర్పాట్లు చేసి చూపించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ.. దేశం అభివృద్ధి చెందేందుకు ప్రధానమంత్రి ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. రైతుల అభివృద్ధి దగ్గర నుంచి ఎన్నో వేలకోట్లు హెచ్చించి పలు రాష్ట్రాల్లో అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్న ఘనత ఒక్క మోడీకే దక్కిందన్నారు. అందువలన ఆయన మూడు పర్యాయాలు ప్రధాన మంత్రిగా కొనసాగుతున్నారన్నారు. ఈ పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని గ్రామంలోని రైతు సోదరులు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, అందరు వీక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులతో పాటుగా పంచాయతీ సెక్రటరీ వెంగల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బళ్లారి రాఘవ జయంతి వేడుకలు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** స్థానిక మేకపాటి గౌతంరెడ్డి వ్యవసాయ కళాశాలలో శనివారం ప్రముఖ రంగస్థలం సినీ నటుడు బళ్ళారి రాఘవ 145వ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు వక్తలు మాట్లాడుతూ.. రాఘవ పలు నాటకాలు శని రంగంలో ఎనలేని ప్రతిభ కనబరిచినారన్నారు న్యాయవాదిగా రాణిస్తూ క్రిమినల్ కేసులు వాదించడంలో ప్రసిద్ధుడు అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల అసోసియేట్ డాక్టర్ కృష్ణారెడ్డి ఎన్ఎస్ఎస్ అధికారి డాక్టర్ జి.రమేష్ సీనియర్ ప్రొఫెసర్లు గోపికృష్ణ రఘునాథరెడ్డి సునీత కిషన్ తేజ బోధ నేతల సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

### నుడా నిధుల ద్వారా మెట్ట ప్రాంతాన్ని

# అభివృద్ధి చేయండి : ఎమ్మెల్యే కాకర్ల సురేష్

- అనధికార లే అవుట్ల ప్లాట్లను క్రమబద్ధీకరణ చేసుకోండి
- నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి
- ఎల్ఆర్ఎస్‌కు దరఖాస్తు చేసుకోని అనధికార లే అవుట్ల ప్లాట్లపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం.. జేసీ కే.కార్తీక్



**వింజమూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ వారి ఆధ్వర్యంలో వింజమూరులోని ఎస్వీఎస్ కళ్యాణమండపంలో శనివారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ప్రకారం అనధికార లేఔట్‌లు, ప్లాట్లు క్రమబద్ధీకరణ పథకం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్, జిల్లా జాయింట్ కలెక్టర్ కే కార్తీక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా అతిథులకు స్థానిక నాయకులు, ఎమ్మెల్యే ఘన స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువా పూలమాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా తెచ్చిన జీవో ప్రకారం లే అవుట్ల యజమానులు నడుచుకోవాలన్నారు. మంచి సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ వినూత్నంగా కార్యక్రమాన్ని చేపట్టారన్నారు. మొట్టమొదటిసారిగా ఉదయగిరి నియోజకవర్గంలో అవగాహన సదస్సు నిర్వహించడం శుభ పరిణామం అన్నారు. లేఅవుట్ల యజమానులు ప్లాట్లను క్రమబద్ధీకరించుకునేందుకు గతంలో 14శాతం చెల్లించాల్సి ఉండేదని తెలిపారు. దానిని రాష్ట్ర ప్రభుత్వం 50శాతం తగ్గించి ఏడు శాతం చేసిందని తెలిపారు. లేఅవుట్లను క్రమబద్ధీకరించుకోవడం ద్వారా అందరికీ మేలు జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా మెట్ట ప్రాంతమైన ఉదయగిరి నియోజకవర్గం నుడా నుండి అత్యధిక నిధులు వెచ్చించి అభివృద్ధి చేయాలని చైర్మన్ కోరారు. అనంతరం నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం బహుత్తర కార్యక్రమాన్ని చేపట్టిందని ఎల్ఆర్ఎస్‌లో లే అవుట్ల యజమానులు చేరాలన్నారు. ఈ పథకం జూన్ 2025, 30వ తేదీకి ముందు వేసిన అనధికార లేఔట్లకు మాత్రమే వర్తిస్తుందన్నారు. 26 జులై 2025 నుంచి 90 రోజులలోపు అనగా అక్టోబర్ 24 -2025 లోపల సంబంధిత యాజమాన్యపు హక్కు, ప్లాన్లుతో ఆన్లైన్ దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. అలా చేయని యెడల చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయని తెలిపారు. నియోజకవర్గంలో ఎనిమిది మండలాల్లో పార్కులు ఏర్పాటు చేస్తారని హామీ ఇచ్చారు.లేఅవుట్ల యజమానులు నాయకులకు వచ్చిన అనుమానాలను నివృత్తి చేశారు. అనంతరం జాయింట్ కలెక్టర్ కే.కార్తీక్ మాట్లాడుతూ.. ఎల్ఆర్ఎస్‌లో చేరని జాబితాను గుర్తించి, నిషేధిత భూముల రిజిస్టర్‌లో నమోదు చేయడం జరుగుతుందన్నారు. ఏ విధమైన భవన నిర్మాణ అనుమతులు ఇవ్వకుండా నిలిపివేయడం జరుగుతుందన్నారు. అమ్మకము కొనుగోలు వీలు లేకుండా అన్ని సబ్ రిజిస్టర్ కార్యాలయాలలో నిషేధిత రిజిస్టర్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. విద్యుత్ నీటి సరఫరా డ్రైనేజీ, సీవరేజ్ కనెక్షన్లు నిలిపివేయబడతాయన్నారు. కనుక ప్రభుత్వం ఇచ్చిన రాయితీలను సద్వినియోగం చేసుకొని ఎల్ఆర్ఎస్ సవరణ ఉత్తర్వుల జీవో నెంబర్ 134లో చేరాలని తెలిపారు. అనంతరం వింజమూరు పట్టణంలో పర్యటించి, డ్రైనేజీ, సెంట్రల్ లైటింగ్, నుడా నిధుల ద్వారా ఏర్పాటు చేసేందుకు పరిశీలించారు. నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల మండల కేంద్రాలలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో ఆర్డీవో వంశీకృష్ణ, మండల కన్వీనర్ గూడా నరసారెడ్డి, జనసేన కోఆర్డినేటర్ కొట్టే వెంకటేశ్వర్లు ఎంపీపీ ఇనగనూరి మోహన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు దామ మహేష్, జిల్లా కార్యనిర్వహక కార్యదర్శి చల్లా వెంకటేశ్వర్లు యాదవ్, సర్పంచ్ సృజన, రైతు అధ్యక్షులు బొల్లినేని వెంకట రామారావు, సీనియర్ నాయకులు వనిపెంట సుబ్బారెడ్డి, ఉండేల గురువారెడ్డి, కప్ప ప్రభాకర్ రాజు, ఎంపీటీసీలు, జిల్లా, మండల అధికారులు, మండల నాయకులు, లేఅవుట్ల యజమానులు ఉన్నారు.

## సర్వే బృందాలకు ప్రజలు సహకరించాలి : కమిషనర్ వై.ఓ నందన్



**నెల్లూరు కార్పోరేషన్, మేజర్‌న్యూస్ :** భారత ప్రభుత్వం, గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖలోని భూముల వనరుల విభాగం ద్వారా, నగర ప్రాంతాలలో భూముల సర్వేను ఆధునికంగా, సాంకేతికంగా డిజిటల్ విధానంలో నిర్వహించడానికి నక్ష పేరుతో ఒక వినూత్న కార్యక్రమాన్ని ప్రారంభించిందని, ప్రజల స్థిరాస్తులకు ఎంతో ప్రయోజనం చేకూర్చే నక్ష సర్వే నిర్వహణలో బృందాలకు ప్రజలంతా సహకరించాలని కమిషనర్ వై.ఓ నందన్ కోరారు. నక్ష సర్వే శిక్షణ తరగతులను కార్పొరేషన్ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగంలో శనివారం నిర్వహించారు. శిక్షణలో పాల్గొన్న కమిషనర్ మాట్లాడుతూ నక్ష సర్వే కార్యక్రమంలో దేశవ్యాప్తంగా 157 పట్టణ స్థానిక సంస్థల ను పైలట్ ప్రాజెక్టులుగా ఎంపిక చేయగా, అందులో ఆంధ్రప్రదేశ్‌లోని 10 పట్టణ సంస్థలు ఎంపికయ్యాయని, వాటిలో నెల్లూరు మునిసిపల్ కార్పొరేషన్ ఒకటి కావడం గర్వకారణమని ప్రకటించారు. నక్ష కార్యక్రమంలో జిఐఎస్, డ్రోన్ సాంకేతికత ఆధారంగా జరిగే సర్వే ద్వారా ఖచ్చితమైన, జియో-రెఫరెన్స్ చేయబడిన, నవీకరించబడిన భూ రికార్డులను నమోదు చేయగలమని తెలిపారు. పట్టణ ప్రణాళిక, అభివృద్ధి, మౌలిక సదుపాయాల నిర్ణయాలకు తోడ్పాటును అందించి పౌరుల ఆస్తి రికార్డులు, పన్నులలో పారదర్శకత, సమర్థతలను కలిగివుంటుందని వివరించారు. ప్రభుత్వ భూముల ఆక్రమణ నుండి రక్షణ కల్పిస్తూ ప్రజల సౌకర్యం, ఈ-గవర్నెన్స్ సేవలకు మద్దతుగా నిలుస్తుందని తెలిపారు. సర్వే బృందాలు గుర్తింపు పత్రాలతో మీ ప్రాంతాలను సందర్శిస్తారని, నెల్లూరు నగర ప్రజలు, ఆస్తి యజమానులు, పౌరులు సర్వే బృందాలకు సహకరించి, తమ భూముల వివరాలను, సంబంధిత పత్రాలను సరైన రూపంలో సమర్పించాలని కమిషనర్ విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఈ సర్వే కార్యక్రమం ద్వారా పౌరులకు ఆస్తి హద్దులపై యాజమాన్య స్పష్టత కల్పిస్తుందని, ఆస్తి వివాదాలు చట్టపరమైన సమస్యలను నివారించడానికి ఉపయుక్తంగా ఉంటుందని కమిషనర్ వివరించారు. సర్వే ద్వారా సేకరించిన వివరాలను డిజిటల్ రూపంలో నిక్షిప్తం చేసి, ఆయా భూ రికార్డులకు ప్రాధన్యత కల్పించనున్నారని కమిషనర్ పేర్కొన్నారు. కావున నెల్లూరు పట్టణం పారదర్శకంగా, అభివృద్ధితో కూడిన డిజిటల్ నగరంగా మారేందుకు ప్రతి ఒక్కరూ అవగాహనతో కలిసికట్టుగా ముందడుగు వేయాలని కమిషనర్ ఆకాంక్షించారు.

## ప్రజలకు అవగాహన కార్యక్రమాలు : జిల్లా పోలీసులు

**నెల్లూరు అర్బన్/క్రైం, మేజర్‌న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా నేర నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణ, అసాం ఘిక శక్తుల ఆట కట్టించుటకు ఆయా గ్రామాలలోని గ్రామస్తులు, గ్రామ పెద్దలతో, యువతతో అవగాహన కార్యక్రమాలు శనివారం నిర్వహించారు. జిల్లా ఇంచార్జ్ ఎస్పీ దామోదర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) సిహెచ్ సౌజన్య సూచనలతో, జిల్లా పోలీస్ యంత్రాంగం ప్రజలతో భగస్వామ్యులు అయ్యేలా కార్యచరణ రూపకల్పన చేసినట్లు తెలిపారు. అందులో భాగంగా ఆయా పరిధిలోని గ్రామస్తులతో సమావేశం నిర్వహించి గ్రామంలోని సమస్యలు, ఆస్తి నేరాలు, నివారణ చర్యలు, సైబర్ మోసాల గురించి, గాంజా, ఇసుక అక్రమ రవాణా, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి, మహిళలు, బాలబాలికలపై జరిగే నేరాలు, ఇతర చట్టాలు, శిక్షలు గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు వారు తెలియజేశారు. గ్రామాలలో తగాదాలు, గొడవలు పడరాదని, అందరూ కలిసిమెలిసి సామరస్యంగా జీవించాలని వారికి తెలియజేశారు. అదేవిధంగా ఆయా పరిధిలోని సమస్యాత్మక గ్రామాలపై ప్రత్యేకంగా మెగా ఉంచి, చెడు నడత, సమస్యలు సృష్టించే అవకాశం ఉన్న వారిపై పోలీసు అధికారులు కౌన్సిలింగ్ నిర్వహించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు. అదేవిధంగా ఎవరికైనా అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే డయల్ 112 లేదా ఈగల్ సెల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972కి తెలపాలని ఈ సందర్భంగా వారు తెలియజేశారు.


సూర్య

**విలేకర్లు కావలెను**

తెలుగు పత్రిక రంగంలో అందరి మన్ననలు పొంది పాఠకుల హృదయాలను దోచుకున్న నేటి దినపత్రిక సూర్య నందు విలేకర్లుగా పనిచేయుటకు ఉత్సాహవంతులైన యువతీ యువకులు కావలెను.

**కావలసిన సెంటర్లు**

నెల్లూరు జిల్లాలోని సంగం, కొడవలూరు, మనుబోలు, అల్లూరు, దగదర్తి, కొండాపురం, కలిగిరి, కలవాయి, విడవలూరు, ఇందుకూరుపేట, కోవూరు, నెల్లూరు పట్టణంలోని దర్గామిట్ట, స్టోన్ హౌస్‌పేట, బాలాజీ నగర్‌లలో విలేకర్లు కావలెను

మీ పూర్తి బయోడేటాతో వారంలోపు క్రింది చిరునామాలో సంప్రదించగలరు.

**నేటి దినపత్రిక సూర్య కార్యాలయం**

మిలటరీ కాలనీ, రోడ్ నెం.1,ఎల్ఐసి & సిఐడి ఆఫీసు ఎదురుగా,
కొండాయపాలెం గేట్ సెంటర్, నెల్లూరు

**9000118811, 9000483583**


### కలవర పెడుతున్న డ్రగ్స్‌పై..

## అవగాహన సదస్సు

- నిఘా తప్పనిసరి

**నెల్లూరు లీగల్, మేజర్‌న్యూస్ :** జిల్లాలో కలవర పెడుతున్న డ్రగ్స్ మహమ్మారిని అన్ని వైపుల నుంచి ఎదుర్కొని ప్రారదోలేందుకు నడుము కట్టాలని సమావేశం నిర్ణయించింది. స్థానిక జిల్లా కోర్టు ప్రాంగణంలో శనివారం జరిగిన ఈ కార్యక్రమంలో డ్రగ్స్ మహమ్మారి వల్ల ముఖ్యంగా యువత జీవితం నాశనమవుతోందని పోలీసు శాఖ మిగిలిన శాఖలు సమన్వయంతో సమర్థవంతంగా పనిచేసే పక్షంలో ఈ డ్రగ్స్ మహమ్మారిని పారద్రోలవచ్చని పలువురు సూచించారు. నెల్లూరు జిల్లా ఫ్యామిలీ కోర్టు న్యాయమూర్తి లిఖిత ఆర్ఓ రా అధ్యక్షత వహించిన ఈ సమావేశానికి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి కే వాణి పాల్గొన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని శాఖలకు సంబంధించి అధికారులు పాల్గొని పలు విషయాలపై చర్చించారు. కార్యక్రమంలో మహిళా న్యాయవాది డి.శివకామేశ్వరి తదితరులు డ్రగ్స్ వల్ల జరుగుతున్న అనర్థాలను మెడికల్ షాపుల దగ్గర కాలేజీల దగ్గర ఉన్న క్యాంటీన్లలో విచ్చలవిడిగా దొరుకుతున్న విషయాన్ని పేర్కొన్నారు. శాఖలు సమన్వయంతో నిఘా ద్వారా రుగ్మతను పోగొట్టవచ్చని న్యాయమూర్తి పేర్కొన్నారు.

## అంగనవాడి టీచర్లకు సెల్ ఫోన్ ఇవ్వండి

**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** అంగన్వాడి టీచర్ల, హెల్పర్లకు ప్రభుత్వం మంజూరు చేసిన 2జి సెల్ ఫోన్లు సిడిపిఓ కార్యాలయంలో ఇచ్చివేయాలని అనంతసాగరం మండలం సిఐటియు కార్యదర్శి అన్వర్ భాష పేర్కొన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ సెల్ ఫోన్ మార్చి ఇచ్చేవరకు ఆఫ్‌లైన్‌లో ప్రతిరోజు అంగన్వాడి టీచర్లు, హెల్పర్లు రికార్డు రాయాలని అన్నారు. 2జి సెల్ ఫోన్ పనిచేయక అంగన్వాడి కార్యకర్తలు ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన అన్నారు. టెక్నాలజీ వలన పని భారం తగ్గేలా కానీ 2జీ ఫోన్‌ల వలన ప్రతిరోజు పని భారం పెరుగుతుందని, మానసికంగా కృంగిపోతున్నారని ఆయన అన్నారు.

## మురుపాలు బిడ్డకు శ్రేష్ట కరం

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పుట్టిన బిడ్డ అరగంటలోపు మురుపాలు తాగిస్తే పిల్లల్లో వ్యాధి నిరోధక శక్తి పెరిగే ఆరోగ్యవంతంగా ఉంటారని గండిపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని వినీత పేర్కొన్నారు. శనివారం మండలంలోని కృష్ణంపల్లి అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా గర్భవతులు బాలింతలకు పోషకాహారం తల్లిపాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు ఆయాలు వైద్య ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.